ఆంధ్రభూమి వినోదాన్యాసంచిక

ఆదివారం 30-7-1967

మలుపులు

నవ్వుతూ పేటుమా, చేతిలో పుస్తకాలు పట్టుకుని కాలేజి పిల్లలు నరదాగా కాలేజీలోపలికి వెళ్తూన్నారు. కాలేజి తెరచిన మొదటిరోజు సరికొత్త ముఖాలు కన్పిస్తున్నవి, మగ. ఆడ వేరువేరుగ బట్లు బట్లుగ కాలేజి క్యాంపసులో తిరుగాడుతున్నారు. కాలేజీలో సీనియర్సు జూనియర్సుని గోలచేస్తూన్నారు. అంత మందిలో సీనియర్స్ అనబడే ఆ నల్గురు అమ్మాయిలు కాస్తా ప్రత్యేకంగా కన్పడుతున్నారు. కాళ్లు మాట్లాడకుండ నవ్వకుండా ఉన్నక్షణం లేదని అందరికీ తెల్సు. ఏమిటాతెగని రాజకీయాలు కాళ్ళకు ఒక్కటే గోల-చెవి కోసిన మేకలా అని తెల్కరర్సు దగ్గర నుండి చివరకు పి. యు. సీ.లో చదువు పిల్లకాని వరకు అనుకొనడం మామూలై

కథానిక

పోతి. క్లాసులో చాల బుద్ధిమంతుల కూర్చుంటారు. లెక్చరర్ చెప్పింది. చాలశ్రద్ధగావింటారని వినికిడి క్లాసులో శ్రద్ధగా వెయిటింగు రూము లో కప్పు ఎగిరిపోయేటట్టు నవ్వటం ఏమిటో ఈ వింత ప్రవృత్తి-అర్థంకాలేదు చాలా మందికి.

అసలు విషయం-ఒకటి అది ఏమో కోవిద్యుకేషన్. రెండు. ప్రొత్తగ యూనివర్సిటీ డిగ్రీలు పుచ్చుకొని కాలేజీలో చేరే లెక్చరర్స్, వాళ్లు మాట్లాడుకున్నవేది జనరల్ సబ్జెక్టు అంటే "ఆ అబ్బాయ్ టక్కు డిసెంటుగ చేసుకుని పెళ్ళికొడుకులా వచ్చాడు." "ఈ పొరల బొక్కా అబ్బాయికి ఒక్కటే జోక్కాలాఉంది, పాపం రోజూ అదే చేసుకొని వస్తాడు." అని కాదే! రాజ మండ్రినించి ఇట్టేకాలేజికి వచ్చినట్లు న్నాడు. పొరపాటు పాపు, మరంవెళ్ళి చెపుదామా!" ఇలా అనుకోటం పెద్దగా నవ్వటం. ఇదేకాళ్ళ లోకాభిరామాయణం.

వాళ్లు వల్లురూ విభిన్న అభిరుచులు గలవారు, అయినా, కలసి మెలసి తిను నరదాగా ఉంటారు. లక్షాలుంగే లా పాడగలదు రాధ. తన సుమధుర కవితా ప్రవంతిలో శ్రోతలను ముక్కలు చేయించగలదు కుసుమ. కాలేజియట్ డిబేట్ కాంపిటీషన్స్ లో ఫస్టుప్రైజుసంపాదించింది రాణి. కాలేజి గేమ్సు చాంపియన్ బేగం. రన్నింగు లేములో ఫస్టు, హైజంపులో ఫస్టు, పాలో టోగేదరింగులోఫస్టు-బేగం పేరు చదివి సర్టిఫికెట్సు ఇచ్చేటప్పుడు జాయస్ ప్రక్కనుండి ఒక్కటేగోల. కాళ్ళలో ఏ ఒక్కరు రాక పోయినా కాలేజి మొత్తం తెలుస్తూంది.

"ఏం. రాధా! ఏమిటీ ఆలస్యం అందువా రాణిగారు కాలేజేచేసి!" అని వల్కరించింది కుసుమ. "ఈ రోజు రాణి సెలవు పెట్టింది. ఇదిగో సెలవుచీటీ. అందుకనే నేటక్కడినే వచ్చాను. అన్నట్లు మన 'కాళ్ళం' ఏది."—అని ముగించింది. రాధ.

దాని కోసం చూస్తున్నాను రాధా! అప్పుడే 9-45 అయింది. ఇంకా రాలేదేం! అన్నట్లు చూస్తోంది. కుసుమ కాలేజి కాంపస్ గేటు కేసి.

"ఇష్! మాట్లాడకు అదిగో 'బేగ' రిక్షాలో వస్తూంది. దూరంగా ఉన్న రిక్షాను చూపిస్తూఅంది రాధ! ఇంతలో దగ్గరగావచ్చింది రిక్షా! "నువ్వాగకు మీనే బేగ."—అన్నారు రాధ, కుసుమ కలసినట్టుగా "హెలో ఫైజ్, రాణి సెలవు పెట్టిందా!—అడిగింది. బేగం.

"ఆ...! క్లాసుకువెళ్దాం. రండి." అందరూ క్లాసుకువెళ్ళికూర్చున్నారు టైము 10-15నిగం. అయినా ఇంకా లెక్చరర్ రాలేదు. క్లాసులోపలగోడవ్రాసి గరల్స్ అందరూతేరు వెయిటింగు రూముకి బయలుదేరారు. ఇంతలో వెనుకనుంచి ఎవరోవచ్చి వెనుకనుండి తీ చూచారు మూర్తీతనుం.

"ఏమిట్రా! బదర్ ఫార్టుపిస్ కాంతేజేం" అని ఒకరు అన్నారు.

"కాలేజీలో పరిఉండాలా బాబూ"! అని ఆమెకళ్ళుకున్న అబ్బాయి ప్రత్యుత్తరం చేశాడు. ఇంకేమిటి రూమ్ వెయిటింగు రూమ్ వెళ్లారు, మిగతా బాయస్, రాధ. కుసుమ, బేగం వెయిటింగురూము చేరుకున్నారు. లేడీస్ వెయిటింగు రూము నోటీసు బోర్డుమీద ఏదోశాసనం అంటించివున్నది. అందరు వెళ్ళిచూచివస్తున్నారు. రాధ, కుసుమ బేగంకూడా వెళ్ళిచూశారు.

"ఇంటర్ కాలేజి రేడియో ప్రోగ్రాములో పాల్గొనేవాళ్ళు ప్రకాశరావుగారికి రిపోర్టుపంపగలరు" అని వ్రాసివుంది కుసుమ, ఏమిటంటే! మీకు. రాణి పేర్లు వ్రాయండి, కాగుంటుంది-అని వెంటనే ఒక కాగితంమీద "1.రాధ. 2.రాణి.3.యస్సీ రెండవసంవత్సరం"-అని వ్రాసిఆఫీసుకు పంపించారు.

మరుసటిరోజు రాధ, రాణి కలసి ఆకాశవాణి కి వెళ్ళికూర్చున్నారు. కొంచెము సేపటి! ప్రకాశరావుగారువచ్చి వెరొకపాట పాడమని చెప్పి. వాళ్ళ గొంతుక పాటకుఅనుగుణంగాఉందో లేదో చూశారు. రాధబాగాపాడింది. రికార్డు చేయటానికి పనికివస్తుందనిచెప్పారు. తరువాత, "చూడురాణి! నీగొంతుకపాటకు అంతగానచ్చలేదు. నీ వుడి పేటు లో పాల్గొను -కాగుంటుందని" చెప్పారు ప్రకాశరావుగారు. రాధకు రేపుసాయంకాలమువచ్చి ఈపాటమ పాడమనిచెప్పి ఒకపాట కాగితంయిచ్చారు. ఆయన వెళ్ళిపోయారు.

* * *

"ఏమేరాధా! నిన్నప్రోగ్రాం కాగా జరిగిందా!" అడిగింది కుసుమ "ఏమిటి అదోలాఉన్నావ్?" "ఆఁహా! కాలకాల కాగుంది కాని...!" ఆగిపోయిందిరాధ, కళ్ళవెంటనీళ్ళు తిరిగినయ్. "ఆగిపోయి నావేం రాధా? మాట్లాడు ఎంజరిగిందో చెప్పు తొందర చేసింపకుసుమ. రాధ మొదలుపెట్టింది" మొన్న ఆసెంట్రల్ హాలులో నన్నూ. రాణిని తెరిపోక పాట పాడమన్నారు ప్రకాశరావుగారు. ఇద్దరం పాటపాడాము. ఆయన మా పాటలు రికార్డింగ్‌కు పనికివస్తాయేమో చూసి, రాణిగొంతుక అంతగాసరిపోదని

'మధుశ్రీ'

నన్ను పాట పాడడానికి రమ్మని ఏదో ఒక దేశభక్తిగీతం రాసిన కాగితంఇచ్చారు. అమాట వినేటప్పటికి రాణిఅదోలా అయిపోయింది రాధగాయూల్గింది. నామనస్సు ఏమిటి! రాణి అలాఅంటావ్, నన్ను పిలిస్తే నీవుకాకూడదా! మనిద్దరం తప్పకుండా వెళ్ళాల్సిందే అన్నాను ఇంటికి వెళ్ళేటప్పుడుకూడా ఒకపారి హెచ్చరించాను. తనేం మాట్లాడ లేదు. సాయంకాలము రాణివాళ్ళయింటికి వెళ్ళానుం రాణిరెడీకాలేదు తొందరగా కానీవెళ్లా. మళ్ళీ ప్రకాశరావుగారు ఎక్కడికైనా పెడ్తారు'-అని తొందరచేశాను "అదేమిటి నేనెందుకురావట ? నీ వెళ్ళు రా రాధా! నిన్నే గదావిలుస్తా! అంది ఆదోలారాణి అదేమిటి ఇట్లామాట్లాడుతోంది రాణి. ఎందుకు నేరంచేశ ఈమనిషికి ఇంతకోపం అనిపించింది. ఏమిఅనాలో తెలియక గిలగిలలాడాను "ఎందుకుతనకు నేనంటే అంతఈర్ష్య మరి తనకుసరిగా పాట పాడటంరాదు. అందుకు తనవిలువలేదు దీనికింతకోపం దేని కి-అనుకున్నాను మనస్సులోనే.

ఏమిటిరాణి అట్లా మాట్లాడతావు. ఆయన పిలవాలా ఏమిటి. వెళ్దాంరమ్మని ఎంతో బ్రతిమిలాడాను. తను రానంటే రానంది. తన ప్రవర్తన నా కెంతో బాధనిపించింది. కోపం కూడ వచ్చింది.

ఇంతలోకి వాళ్లమ్మగారి రొచ్చింది. అవిడకూడ్డకోసమే కాబోలు ప్రకాశరావుగారు నన్ను పాడమన్నారని. "ఎందుకమ్మాయ్ ఆయన నిన్నుపిలుస్తే నువ్వు వెళ్ళాలిగాని, అది ఎందుకు-అన్నారు ఆమె.

"ఏమిటండి! మీరుకూడ అట్లా గే మాట్లాడుతారు"- అన్నాను కోంచె చనువు తీసికొని. అట్లా అనేటప్పటికి ఆమెకి కోపం వచ్చింది. కళ్లు పెద్దవి చేసి మాట్లాడం మొదలు పెట్టింది.

"ఆ మాట్లాడానేమిటి? ఏం, నేనే నన్నా తప్పు మాట్లాడానా! ఇది పెద్ద మనుష్యులతోవ్యవహరించుకున్నా వాళ్ళ ఏమనుకున్నావ్? ఆయన నిన్ను పిలిచాడంటే నువ్వే వెళ్ళాలిగాని, అందరూ కలసి కాలేజీలో తిరుగుతున్నారు. చదువుకుంటున్నారు. అట్లాటప్పుడు నిన్ను పిలిచారు. నువ్వు వెళ్లాలిగాని! అదికూడ వస్తే లేదిల్లకోరూ! " అని పెద్దగా అరవటం మొదలు పెట్టింది.

ఆమె వైఖరి చూసి నాకు భయమే సింది. ఎందుకు పోట్లాడుతుంది అనుకున్నాను. ఇంతలోనే వాళ్ళ కాయ్యూ పొరుపుపిల్ల వచ్చి ఏ ఏ. ఈవిడ వరు ఇట్లా అనుస్తుంది అనుకున్నాను. నా కోపం కోపంతో వణికి పోయింది. రాణి కువ్వు రాధా? అన్నాను రాణిని ఉద్దేశించి. మళ్ళీ అదేధోరణిలో "నేనేం చేసాను" లేపే- అంది రాణి ఉరుకుడు కళ్ళకు ఉండలుద్దిగాకాలేదు.

"సరే అయింత. నేనువెళ్లా రాణి"- అని చప్పున లేచివచ్చేశాను. నా కోపం చూసి రాణిచలించి ది. వాళ్లమ్మగారు కొంచెం నొచ్చుకున్నారు. "అదేమి కుమ్మాయ్ ఏ దురాత కోపం." అన్నారు ఆవిడా కోపంగానే

ఉండవే రాధా! "నీకు కోపం వచ్చి నట్టుంది! వస్తావే!" అని సాగదిస్తూడ్రెస్ మార్చుకోటానికి లోపలి కెళ్ళింది. నేను వచ్చేద్దామనుకున్నాను. కాని ఆగి పోయారు. రాణికోసం ఆగాను. నాకు కోపము చే తెలియదు. మామూలుగా కోపం రాదు. ఎంతో పెద్ద విషయ ముంటేగాని కోపం రాదు అప్పటి పరకు అంత కోపంరావటం నాకు నుల్లు లేదు. ఆ రోజు రాణి ప్రవర్తన, వాళ్లమ్మ మాటి పోటి మాటలు నా కోపానికి దోహదం చేశాయ్. అక్కడే బెంచీ మీద కూలబడ్డాను.

ఈ సంఘటన నా హృదయాన్ని ముక్కలు చేస్తున్నది. ఎంతో బాధ పడ్డాను ఎంతో చక్కని చేస్తం అని ఉప్పొంగిపోయానే!: ఆ చేస్తం ఇప్పుడిట్లా ప్రవర్తిస్తున్నది. ఏమిటీ ప్రవర్తన కర్థం. నాతల భారంగా ఉన్నది. నాకు తెలియకుండానే "కళ్ల వెంబడి నీళ్ళు తిరిగినయ్. ఇంతలోనే రాణి వచ్చింది. పాట రికార్డు చేయటానికి వెళ్లాం. పాట పాడమంటేపాడాను కానిబాగా పాడాలా పం! పాడతాను. మనస్సుబాధతో దగ్ధమయి పోతోంటే! తల భారంగా క్రుంగి పోతోంటే! ఆయనేదో పాట కాగితం ఇచ్చి రేపు కనిపించమని అన్నారు. ఇంక మేము కలవు తీసుకొని వచ్చేశాము.

ఇదంతా క్షణంలో జరిగిపోయింది. రాణి ప్రవర్తనే నా మనసును కలచి వేస్తున్నది. "ఇవ్వాళ చాల కోపంగా ప్రవర్తించాను రాణి! ఏమీ అనుకోవద్దు అని వర్షపు జల్లుగా ఇంటికి వచ్చేశాను. రాణి ఏదో అంటున్నది. కాని నేను వినిపించుకోలేదు. గదిలోకి వెళ్ళి తలుపులు బిడాయించి పక్కమీద పడ్డాను. నేను ఎంత బాధపడ్డానో ఆ భగవంతునికే తెల్సు. నా తల్లికింద తడిగానడిచిందుకే తెల్సు. ఈ బాధను ఎట్లా తీర్చుకోగలను కుసుమా! నీ దగ్గరకు వచ్చి జరిగిందంతాచెప్పితనివితీరాపడ్వాలనిపించింది. కాని ఆ సమయం రాత్రి 8 గంటలు దాటినట్లుంది. అంతరాత్రి అంతదూరం ఎట్లా వచ్చేది!

ఏమిటీ కలతలు, ఎంతో చక్కటి స్నేహం లో ఈ గాలిబాన ఏమిటి? రాణి ప్రవర్తన ఎంత బాధాకరంగా ఉంటో! తన మనస్సులో ఇంతటి తుచ్ఛ ఉంటా! వాళ్లమ్మకు కూడా అంత కోపమా! తల్లి నా కే వచ్చింది రాణికి కూడా ఆ గుణం. మనస్సు ఒక చక్కని గాజు పాత్ర. అందులో 'ప్రేమ' అనే అమృతం ఉంటుంది. ఆ పాత్రకు ఉర్ద్వ అనే రాయితగిలితే ఇంకేమయినా ఉంటుందా! అది పగిలితే అతికించటం మానవ మాత్రులకు సాధ్యమైన పనేనా! నీవు చెప్పవే కుసుమా!

ఎంతో బాధతో వెక్కి వెక్కి ఏడ్చాను. అబ్బా! జ్వరం వచ్చినట్టుంది. తల పగిలి పోయేటట్టు ఒక్కటే పోట్లు. ఒళ్లు మాడి పోతోంది. గుండెలు బ్రద్దలయ్యేట్టుగుగణగణమనిపిస్తోమ్రోగుతోంది. కళ్లు విప్పి చూశాను. అంతా అయోమయంగా ఉంది. నాకు ఏదో పీడకల వచ్చిందని గ్రహించేందుకు ఎక్కువసేపు పట్టలేదు. చదువుకునేందుకని నాలుగు గంటలకు పెట్టినఅలారం ఇంకా మ్రోగుతూనేఉంది. దాని నోరు నొక్కేసి పక్కమీద పడిపోయాను. గడియారం మోతకుగాలోలు గుండె ఇంకా దడదడ కొట్టుకుంటుంది. ఏమిటీకల, పీడకల, నాకేమిటో భయంగా ఉంది. ఎంత భయంకరమయిన కల వచ్చింది.- అని చెప్పటం అది తడేకంగా తలనేమాస్తున్న కుసుమను అడిగింది రాధ.

రాధా దీనికింత బాధపడతావేం! దానితత్వమే అంతని మనమే సరిపెట్టుకుంటే పోతుంది. మనిషన్న తరువాత ఒడుదుడుకులు ఉంటాయ్.కోపతాపాలు మానవ సహజము. వాటికి అతీతంగా ఉండటానికి మనమేమన్నా తపోధనులమా. చూడు రాధా! మనకు ఉన్నతు వాత మమత అనేది దాదాపుతుఅదే కలుగుతోంది. మమత అనేది 'నీ-నా' అనే అగాధానికి దారితీస్తు టది. అందుకే మానవుడు యింతటి సర్వతోముఖమైన పురోభివృద్ధి పొందగలుతున్నాడు. ఆ మమత తెలుపే ప్రమాదము ఇన్ని వాళ్లు మనగలేక కాలేమో. ఇదేకదా నా పూర్వజన్మతేమే కావచ్చు దీనిలో సత్యం లేకపోతేదు. చిన్నపిల్ల తల్లిపై పాలు త్రాగేటప్పుడు తన పట్నీకాని నుండతో పలిస్తున్నాన్ని కొరుకుతుంది. అది అపిల్లకు తెలిసి కోలకిందా? లేదు. అది ప్రకృతిసిద్ధం. దానికి ఆతల్లి కిష్టము కలిగిస్తుందా! అదీలేదు. కేవలం ఆనందు పలకు యా దృ ష్టి కలిగి జరిగేవి మాత్రమే. లేగదూడ పాలు త్రాగే టప్పుడు ఆవు పొదుగుకు తన చిన్నారి ముక్కెలో పొడిచి పొడిచి త్రాగుతుంది. తల్లి ఆవు వాత్సల్యతో తనకిష్ట కలిగిస్తు వాళ్ళ "నీ కడుపునిండా పాలుత్రాగి పన్నట్లు చూస్తుంది. వీటివెనుక ఏమి టుందో నీకు తెలుసా.అదే"మ-మ-త"!! పొరపాటునగాని ప్రకాశరావుగారు రాజీ ఆ విధంగా ప్రవర్తించిందంటే దానిలో గూడుకట్టుకున్న అసూయా ద్వేషాలే కారణం.-అది అంతే అకారణ ద్వేషం అనుకూడదుగాని - తరకన్నా తెలివిగలవారిని చూచినప్పుడు అసు కొని విధంగా 'అసూయ'-అనే దియ్యని పట్టుకుంటుంది ప్రతి సామాన్య మానవునికూడా రాణి కూడా ఆ కోపంలోనిదే కావటంతో అది అప్పుడు అట్లా ప్రవర్తించింది. తరువాత తను లాజికల్‌గా ఆలోచించింది. తను తప్పుచేసింది. తన అసూయ ఎవరిమీద—తన శత్రువు మీదనా? కాదు. ప్రియాతిప్రియమైన ఓ స్నేహితురాలిమీద నిర్మలమైన మీ స్నేహ సరోవరంలో ప్రకృతి సిద్ధమైన 'అసూయ'అనేటి ఓచిన్న రాయిపడింది. చిన్నచిన్న అలలతో ప్రారంభమై పెద్ద విగ తయారై చల్లని మాయమైనది. కారణం, 'నీ-తన' మధ్యగల మమకారమబంధం. అందుకే నీతోటి వెంటనే ప్రోగాంకు వచ్చింది. రాధ చాలా తెలివైనపిల్ల తన పొరపాటును వెంటనే తెలుసుకొని పశ్చాత్తాపం పొంది నీవెంట పరుగెత్తివచ్చింది. పిచ్చిరాధ నీమనసు నీకేతెలియదు. ప్రతిదానిని గోరంతలు కొండంతలుచేసి చూస్తావ్-అందుకే ప్రతిదీ నీకు తీరనినమస్యఅయి కూర్చుంటుంది. ఎప్పుడువచ్చిందో ఏమో, క్షమించవే రాధ! అంటూ చేయి పట్టుకుంది రాణి. కారుమేఘాలు తొలగి స్వచ్ఛమైన చంద మామ వీళ్ళనుచూచి హాయిగ నవ్వాడు.మిత్రబృందం ఇళ్లకు మరలారు.

* * *

ఆరేరే! ఈరోజు ఎంత శుభదినం. సుస్వాగతం రావా! ఒక్క ఉత్తరం ముక్కైనా రాయకుండ ఆకాశాన్నుండి ఊడిపడ్డారులావుందేం! ఏం రావా పరీక్షలు బాగా వ్రాసేవా! ఫస్టువ్రాసి నీదేనా! ప్రయాణం బాగాసాగిందా రావా! ఏం, నేనేంపాపంచేశాను.నా పేర ఒక్క ఉత్తరం రాయలేదూ! అంటూ ప్రశ్నలు వర్షంలా కురిపించింది రాధ. ఏంరావ మాట్లాడవేం.

ఎట్లా మాట్లాడేవు. నీవు రావటమే నీమటపాకాయలా వెాగుతూనేవ స్తివి. భవదీయ. ప్రశ్నాతరంగంజికి మదీయ మానస కమలం ఒరిచుక వా అధీనం కాకుండె నోవుగదా! అంటూనవ్వుతున్న రవినిచూచి-ఏం రావకు కవిత్వంకూడా వచ్చునేమిటి? ఎప్పటి నుంచి కవిత్వ గ్రంథము?—కన్నించింది రాధ.

"ఆఁహా! నిన్ను చూచిగ మరుక్షణమ ను చి కిత్వం సముద్రలా ఉప్పొంగి వస్తోంది రాధా"!

"ఆ...ఆ...! ఎందుకేమిటి! అంత కవిత్వంలో పడ్డవాళ్లెవరూ పైకిరావటం చాల కష్టసాధ్యం రావా"!

"రాధా! నీకు నీవేసాటిరాధా. ఆర విచ్చిన మల్లెను చూస్తూంటే, పూర్ణిమ నాటి నిండు జాబిల్లిని చూస్తూంటే నీవే గుర్తుకువస్తావు రాధా"

"అయితే మి గ తా సమయాల్లో గుర్తుకురావా! పోన్లే"! జాబిలిచూచింది రవివంక రాధ

"ఎప్పుడూ ఎందుకు గుర్తుకువస్తావు రాధా! మి గ తా సమయాలో నేను చూచేది అందాన్నికాదు. అనుభవించేదిఆనందాన్నికాదుగా!ఈలోకంలో ఉన్న కుళ్లును, ఈర్ష్యాసూయలను చూస్తాను. భరింపరాని ఆవేదన బాధను భరిస్తాను. అప్పుడు నువ్వెందుకు గుర్తుకు వస్తావురాధా! నిన్నుచూస్తే నాకు కవిత్వము పొంగివస్తూంది. ఏదో తెలియని ఆనందాన్ని అనుభవించి ఊహాలోకాల్లోకి తేలిపోతాను".రవి ఏదేదో మాట్లాడేస్తున్నాడు.

"అవునూ! నావా నీకు పిచ్చికూడా ఒకింత కలదని నాకు ఊహ జనిస్తూంది. ఇది నిజమా!"

"నిజం రాధా! నాకు ఒకేపిచ్చి ఆ పిచ్చేమిటి చెప్పవా! అదిరాధినే మాంచి గమ్మత్తైన పిచ్చి తెల్సింకా రాధా ఎందుకో నీవంటేనే ఎంతోఇది"

"ఏమిటి నావ ఆ...'ఇది'...చెప్పు" ఆమాయకంగా చూస్తుంది రాధ!

"రాధా! ఎందుకో నీవంటే చెప్పలేని ప్రేమ నేను ఇంతవరకు అట్లా ఎవ్వరిని అభిమానించలేదు. ఆమాటకువస్తే నిన్ను ప్రేమించినంతగ, నన్నునేనే ప్రేమించుకోనేమో! నీ ప్రవర్తన నీమధురగానాలాపన, నీ స్వచ్ఛమైన మనస్సు: నన్ను కట్టివేసినవి రాధా! నిన్ను చూస్తూ ఇట్లాగే కూర్చోవాలనిపిస్తూంది"

"నావా! అటుచూడు, అటే...! నీ వెనక నీకుర్చీక్రింద...ఆఁ...ఆఁఆటే"—అంటూ లోపలికితుర్రుమంది.

"నన్ను ఆడిస్తున్నావా రాధా! నా కుర్చీక్రింద..." ఏమీలేనిదేఅరే!దొంగ! చెప్తా నన్ను మోసపుచ్చి పారిపోతావా! రా,నీపని"...!

"ఆఁహా! వచ్చాను, వచ్చాను..." అంది రాధ వచ్చేనవ్వును ఆపుకుంటూ ఒకకప్పు రవికిచ్చి తను ఒకకప్పు తీసికొని: "ఓకి కాఫీకాగు" అంది.

"ఊఁహూ! అదేంబెల్లదు. నేను తాగనంటే తాగను" కట్టుచేశాడు రవి.

"ఏం! ఎందుకుతాగవు. కాఫీ బాగా లేదా!" అందిరాధ కొంచం లాలనగ.

"ఆనంగతి నాకేంతెలుస్తూంది—ఆ కప్పునే అడుగు"—రెట్టించాడు రవి.

"పోనీ, తాగితరువాత నీ కాఫీ ఏం బాగాలేదని ఆకప్పు ఇలాయిచ్చేయ్"- అని చేయిచాపింది రాధ.

"ఆదేత్తోనే కాఫీకూడా పోటిదాకా అందిస్తే బాగుంటుందేమో"- అన్నాడు రవి కొంటెగ నవ్వుతూ రాధ కళ్ళల్లోకి చూసి "ఏపాప! బుజ్జిపాపాయి! ఊఁ! ఇదా మరీ చిన్నపిల్లవాడు అయిపోతున్నాడు" అంటూ కాఫీకప్పు రవి నోటికి అందించింది రాధ ఇంతలో "రాధా! ఇటురావే! కొంచము పని ఉందని" అమ్మ పిలిచింది. రాధ ఇంట్లోకి వెళ్ళింది రవిని వదిలి.

* * *

కంగ్రాచ్యులేషన్స్ రావా! చాల సంతోషంగా ఉందిరోజు. అమ్మా, నాన్న కూడ చాలసంతోషించారు. మాకావకు గోడ్డుమెడలువచ్చిందంటే సామాన్యమా "ఎప్పుడూ మాకాబాలే ఫస్టు న పాసై అందరికి ఆదర్శప్రాయుడు అనిపించు

(మిగతా రేవ పేజీలో)

"గడ్డిపువ్వు"

"క్షణికమైన యీతుచ్ఛ సుఖం కోసం ఎందుకు ప్రాకులాడుతావు? యింకా ముద్దు ముచ్చటలు ముందుంటగా యిలా పెడత్రోవ త్రొక్కుతావా బాబూ! వద్దు యీ పరమహేయమైన కార్యానికి తలపెట్టవద్దు. ఈనరకకూపంలోకి రావద్దు. మర్యాదస్తులు, వృద్ధిలోకి రావలసినవారు రా దగ్గరవేళం కా దిది. హాయిగా పెళ్ళిచేసుకొని నీ జీవితంలో ఆనందకు సుమాలను నివళింప జేసుకో! "ఒక్కసారేగదా" అని ప్రారంభించి అలవాటుపడి అధఃపతనమైపోయిన అల్పజీవులెందరో యీ నికృష్టపథంలో! ఈ నీచ జీవితానికి అలవాటు పడకుబాబూ! ఒకవేళ్ళయిలా నీతులులోధిస్తుందో ఆశ్చర్యంగా వుందా?" అంటూ ఆతని కళ్ళల్లోకి

కథానిక

చూసింది. శ్రీరంజని. విమలానంద్ ఏమీ మాట్లాడలేకపోయాడు.

ఆమె అతని కళ్ళల్లోకి సూటిగా చూస్తూ మళ్ళాఅంది. "నేను చెప్పింది. అర్థంచేసుకో బాబూ! యీ వక్రపథంలోకి అడుగుపెట్టావో యికనీకు పతనం తప్పదు." తను యిన్నాళ్ళుగా, యిన్నేళ్లుగా వేశ్యగా జీవిస్తున్నా యీ రోజు యీకుర్రవాడ్ని చూసేసరికి శ్రీరంజని మనస్సు చివుక్కుమంది ఏదోవుద్రేకంతో, పాంథకు బానిసై, యీ గడప తొక్కిన ఆ యువకుడ్ని ఎలాగయినా యీ నరకంలోకి రాకుండా చెయ్యాలని ఏందుకనో ఆమె అంతరాత్మ బోధిస్తున్నది. పాలపొంగులాంటి వయసుతో అందంతో, ఆకర్షణతో మిన మినలాడుతున్న ఆ యువకుడు యీ నికృష్ట అనుభవం కోసం విపేశకూన్నుడై ప్రయత్నం చేస్తున్నాడని ఆ మె హృదయం బాధతో రెపరెపలాడింది. జీవితంలో సరిఅయిన మలుపు తిరగవలసిన ప్రాయమిది ఆ మలుపు ఇలా అనర్థం వైపు. అకృత్యం వైపు తిరగడం అఘోరం...అందుకే ఆమె మనస్సంత తొట్రిస్తూన్నది. అప్పటికే పతనమైపోయిన వాళ్లు అనేకం ఆమె నిత్య జీవితంలో ప్రవేశించి, ఏదో ఆశించి అదిపొందామనుకుని తృప్తితోనిష్క్రమిస్తుంటారు. ఆమె యాంత్రికంగా అవ్యక్తుల చేష్టలకు అలవాటు పడిపోయింది. కానీ యిదేమిటి? ఆనందపు ఆకాశంలో తళుక్కున మెరుస్తూ చిరస్తాయిగా నిలువవలసిన 'చుక్క' యిలా పతనం కాకోరుంటే ఎలా చూచి సహించగలదు? ఎలాదోహదం చేయగలదు? అందుకే ఆ యువకునికి సచ్చరిత్ర ప్రయత్నించింది. భ్రమిమాలింది. విమలానంద్‌కుపరిస్థితి అర్థమైంది. తనుచేస్తున్న పని ఎంత హీనమైనదో అర్థమైంది. తప్పుతెలసింది. తనపై తనకే అసహ్యం వేసింది. వొళ్ళంతా చెమటలు పట్టాయి. ఏం చెయ్యాలో తోచలేదు. అదిగ్రహించిన శ్రీరంజని అంది." బాబూ! నీవు అర్థం చేసుకున్నట్లున్నావు. నీకుచాలా ఆనందంగా వుంది,"

మూసుకున్న కాళ్ళను తెరిచావు. మిమ్మల్ని ఎలా శ్లాఘించాలో నాకు తెలియటంలేదు" అన్నాడు.

వాణిజీవితంలో ఒక సత్కార్యాన్ని చేయగలుగుతున్నానే తృప్తిని నా కందిస్తున్నావు...అదేవరిచేలు..." అంది శ్రీరంజని. విమలానంద్ నవ్వి వూరుకున్నాడు...

"బాబూ యింకాక నిన్ను యిక్కడకు తీసుకువచ్చిందే...ఆ ముసల్దానికి ఎతిచ్చావు?"

"రెండు"

"వదులా?"

"కాదు వచ్చశోట్లు" సిగ్గుతోనే చెప్పాడు...

ఎంత పొరపాటు పని చేశావ్? అయినా దానికిదో అలవాటు. నీలోటి కొత్తవాళ్లు అమాయకులు కనపడితే అది అలాగే గుంజుతుంది. అడబ్బు నే నిస్తాను. తీసుకువెళ్లు" అంది శ్రీరంజని పెట్టె తెరవబోతూ...

విమలానంద్ వారించాడు. "వద్దండి అడబ్బు అలాపోవలసిందే... చేసుచేయబోయిన తప్పిదానికిదిశిక్ష. పోనీలెండి... వెధవడబ్బు...ఎప్పుడయినా సంపాదించవచ్చు. కాని మీలాంటి హితబోధలు చేయగలవాళ్ళను సంపాదించలేము." అన్నాడు. శ్రీరంజని హృదయం ఆనందంతో నిండిపోయింది.

"అన్నట్లు అడగడమే మరచిపోయాను... నీపేరు ?"

"విమలానంద్" అన్నాడు.

"చూడండి... మిమ్మల్ని ఒక సంగతి అడుగుతాను... ఏమీ అనుకోకూడదు" తప్పకుండా అడుగుతాబాబూ ?

మీకెంతటివుదాత్తలు... మరియిలా ఎందుకి నీచజీవితం గడుపుతున్నారు..."

"దానికి కారణం వుంది బాబూ ! వాళ్ళన్నీటిగాధను వినాలని వుందా ! అయితేవిను" అంటూ శ్రీరంజనిచెప్పటం ప్రారంభించింది.

చిన్నతనంలోనే తల్లి దండ్రులను కోల్పోయి గాలికి పెరిగిన అభాగ్యురాలిని. అభగవంతుడు ఏమి యిచ్చినా యివ్వకపోయినా కావలసినంతఅందాన్ని మాత్రం ప్రసాదించాడు. ఆ అందమే నాకు పరమశత్రువుగా తయారయింది. ప్రతివాళ్లు నన్ను చులకనగాచూచి నన్ను బలవంతం చేయడానికే ప్రయత్నించారు. దిక్కుతోచక మావూరునుండిపారిపోయి యింకోవూళ్ళో ఒకరింట్లో పనికునిసిగా కుదిరి పొట్టపోసుకుంటున్నాను. కానీ అక్కడా నాకువిశ్రాంతి లేదు. నాకిలా నికి రక్షణలేదు. అయింటి యజమాని, భార్యపుట్టింటికి వెళ్ళినరోజుల్లో ఒకనాడు, యిల్లు వూడుస్తూన్న నన్ను అమాంతం చెనుకనుండి పట్టుకుని దగ్గరకు లాక్కున్నాడు. వదలించుకోవాలని ఎంతో ప్రయత్నించాను. పశువాంచతో బలీయుడైన అవ్యక్తిముని ఒక అబల ఎత ? నాసర్వస్వం అతడు రాక్షస కృత్యానికి బలిఅయిపోయింది. యింకేంచేయను ? దేనికైనా యిన్నాళ్లు కాపాడుకుంటువచ్చానో అదే పోగొట్టుకున్నాను. తప్పు జరిగిపోయింది. జీవితంలో నిమ్నస్థితిలేని తప్పుఅది ఎవరూ సానుభూతిచూపకూడనితప్పుఅది అయిన అలా నన్నువాళనంచేశాడని ఎవరితో చెప్పగోను? చెప్పినాచినేదెవరూ? నమ్మేదెవరు?" అల్లరి చేయకు...నికేమెస్సు నీమాట ఎవరునమ్మరు...నన్ను అంగీకరించారో నీకు శిక్షకి లోపవుండదు, తరువాత నన్ను పెళ్ళిచేసుకు టారో" యిలా ఎన్నో చెప్పాడు. చేరే గత్యంతరంలేక. చేసినతప్పుకు నిమ్నస్థితిలేక ఆయింటిలో అలాగే వుండిపోయాను. చేసిన పాపం "పాపంగా" నాకడుపులో పెరుగుతున్నది యింతలో ఆయనభార్యకు యీ సంగతి తెలిసి నన్ను వెళ్ళగొట్టింది, ఆ యన చూస్తూ వుగుకున్నాడు అప్పుడు తెలిసింది ఆయనలో స్వార్థం ఎలా పేరుకుపోయిందో వూరిబైట గుడిదగ్గర పడుకునివున్న నాదగ్గరకు అర్ధరాత్రి ఆయన వచ్చి "శ్రీరంజనీ జరిగిందేదో జరిగింది నీజీవితం జరగాలికాబట్టి నీకోపుపాయం చెప్తాను...యీ వూళ్ళో కాంతమ్మఅని ఒకవేశ్యవున్నది...ఆమెతోపాటు నీవూ నీవుపొది సంపాదించుకో వూరికేపట్టుదలలకు, నిర్బంధాలకుపోకు...లేకపోతే నీకుజీవితం వెళ్ళటం కష్టం నీవుఅందులో గర్భవతివికూడా...కష్టపడి పోట్టపోసుకోలేవు ...అన్నిపర్యాట్లూ శాంతమ్మతోచెప్పినేమచేస్తాలే"అన్నాడు "మరి వెళ్ళమాట..." అన్నాను నవ్వి వూరుకున్నాడు ఎంచేయాలో నాకు అర్థంకాలేదు. కలం పనాడో పతనమైపోయింది. నైతికంగా పతనమైపోయిన నేను ఆయన చెప్పినపని చేయటానికి వెనుకాడవలసినపని లేదనిపించింది, జీవితంలో జేనిమీదనిలువలేదు...అన్ని అర్థరహితంగా గోచరించాయి. ... అలా శాంతమ్మతో చే రా ను... వైశ్యవైపోయాను" అని కన్నీరుపెట్టుకుంది

ఈవారం గ్రహబలం

30-7-1967 నుండి 5-8-1967 వరకు

రచన: ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రాలజీ (రిజిస్టర్డ్) చిక్కడపల్లి
మెయిన్‌రోడ్, హైదరాబాద్-20 (ఫోన్: 88116.)

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1)

మీ కుటుంబ వాతావరణం మీకి కారంలోపల్పక అనందోత్సాహాలనదీయగలుతుందని చెప్పవచ్చు. మీ బంధు మిత్రులూ మీకుటుంబమందలివ్యక్తులూ మీరు తలపెట్టిన కార్యక్రమాలాలన్నింటితోనూ మీకు తమ హార్దికసహకారాన్ని అందచేయగల్గుతారు. మీ ఆర్థికపరిస్థితి యిదివరకటికంటె కొంతయినా మెరుగు కాగల సావకాశముంది. ఏదోరీతిగా మీ కివారాంతం లో తగినంతటి ఎక్కువ మొత్తం లో డబ్బు అందగల్గుతుంది. అందువల్ల మీకు యిబందులకు పరిష్కారం కలగవచ్చు. మీ ఆరోగ్యం సంతృప్తికరంగానే ఉంటుంది.

వృషభం

(కృత్తిక 2, 3, 4. రోహిణి, మృగశిర 1,2)

మీకీవారం లో మీఆర్థికపరిస్థితిగూర్చి మాత్రము పరిచింతనలేని పనిలేదు. ఈవారాంతం లో మీరు ఎక్కువ డబ్బు చేతికి అందకపోయినప్పటికి మిగిలినదినాలలోమీఆదాయం చాలాకాగుంటుందనే చెప్పవచ్చు. ఉద్యోగాలలో నున్నవారు తమ ఉన్నతాధికారుల అభిమానాన్ని చూరగొనగల్గుతారు. వృత్తులూ, వ్యాపారాలూ చాలా లాభదాయకంగానే సాగుతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ మీకువిజయం మేలభిస్తుంది. మీకీవారపు ప్రథమార్థభాగంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు మీరుఆశించినతీరులో పూర్తికాకపోవచ్చు. కాని ఆపిక్రమక్రమంగా వారాంతానికి మీరు తలపెట్టినదానికంటె ఎక్కువ ప్రయోజనాన్ని మీకు అందించగల్గుతాయి. ఉన్నతస్థాయిగల వ్యక్తులు కొందరు తమపూర్తి సహకారాన్ని అందజేస్తుంటంవల్ల మీకివ్యక్తు ఉజ్జ్వలమైనది గాగలదనే నమ్మకం మీలో ఏర్పడుతుంది మీఆరోగ్యం ఈవారం లో చాలా సంతృప్తికరంగా ఉంటుందనేచెప్పవచ్చు. మీకుటుంబ వాతావరణం మీకు అనేక విధాల ఆనందోత్సాహాలను అందజేయగలదిగానే ఉంటుందని చెప్పటంలో సందేహంలేదు. ఈవారపు మధ్యభాగ లో మీగృహానికి-అతిథులు విద్యేయులమూ వారితోకలసి మీరు కాలాన్ని హాయిగా వెళ్లబుచ్చగల్గుతారు. సూచింపబడుతున్నాయి.

మిథునం

(మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1, 2 3)

గతవచనవారంకంటె ఈవారం ఏకొంతమేరకు అభివృద్ధిని సూచించగలదిగానే ఉంటుంది. మీకుతలపెట్టిన అనేక కార్యక్రమాలలోనూ మీ మిత్రులసహాయం తో ముందుముందు తప్పక విజయవంతం కాగల్గుతాయి. అందువల్ల మీకుతాత్కాలికంగా కొన్ని ఆటంకాలు ఎదురైనప్పటికీ మీరు వాటిని అధ్యవపెట్టకుండా ముందుకు పోతూఉండాల్సి ఉంటుంది. మీఆరోగ్యం ఈవారంలో సంతృప్తినీయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు. కాని మీకుటుంబమందలి వ్యక్తులఆరోగ్యంలో మాత్రం ఏకొంతయినా లోపం కలుగకమానదు ఏదిఎలాఉన్నా ఈవారంలో మీకుటుంబవాతావరణం మాత్రం మీమనస్సుకు శాంతిని కేకూర్చగలదిగానే ఉంటుంది. కాని మీకుటుంబమందలి వ్యక్తుల ఆరోగ్యంలో లోపంకలుగకుండా ద్వితీయార్థ భాగంలో మీరు జాగ్రత్తవహించవలసియుంటుంది. మీఆర్థికపరిస్థితి యీవారంలో మీకు సామాన్యమైనతృప్తిని మాత్రమే మీకు అందజేయగల్గుతుంది. ఈవారపు ప్రథమార్థభాగంలో మీ చేతి ఏదోరీతిగా డబ్బు అందుతుంది. ఈవారపు ప్రథమార్థభాగంలో మీ చేతి ఏదోరీతిగా డబ్బు అందుతుంది. ఈవారపు ప్రథమార్థభాగంలో మీ చేతి ఏదోరీతిగా డబ్బు అందుతుంది.

సింహం

(మఘ పుబ్బ, ఉత్తర 1)

ఈవారపు ఆద్యంతాలు మీకంతగా అనుకూల వాతావరణాన్ని ఏర్పాటు చెయలేకపోవచ్చు. అయినా మీచేతి నిరాశచెందవలసిన అవసరంలేదు. వారమధ్యలో మీరుతలపెట్టిన కార్యక్రమాలు తప్పక విజయవంతం కాగల్గుతాయి. ఏదిఎలాఉన్నా మీరు మీఆశయసిద్ధికోసం నిర్విరామంగా కృషిచేయుతప్పదు. తత్కారణంగా మీఆరోగ్య లో లోపం కలుగవచ్చు. అదేవిధంగా మీ ఆర్థిక పరిస్థితి ఈవారాంతంనుండి అభివృద్ధిని సూచిస్తుంది తప్పనిసరిగా మీరు అనేక మైన అప్పులలో డబ్బు ఖర్చుచేయవలసిన అవసరం ఉండట చేత మీరు ఆందోళన చెందటం జరుగవచ్చు. కాని ఎప్పటిలాగ్నపుడు ఏదోరీతిగా మీకవసరమైన డబ్బు మీచేతికి అందుతూ ఉండటంచేత మీకేమీ ఇబ్బంది కలుగదు. మీవృత్తి వ్యాపార ఉద్యోగాలు క్రమక్రమాభివృద్ధిని సాధించగల్గుతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ మీకు తప్పక విజయాన్ని సమకూర్చగలవు. మీకుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీయగలదిగానే ఉంటుంది. కాని వారమధ్య లో మీ పిల్లల ఆరోగ్య లో లోపం కలుగకుండా తగు ముందు జాగ్రత్తలు తీసుకోవటం అవసరమే కాగలదు.

కన్య

(ఉత్తర 2,3 4 హస్త చిత్త 1,2)

ఈవారపు ద్వితీయార్థ భాగ లో మీకెన్నోవిధాల అభివృద్ధిని సాధించి పెట్టేదిగా ఉంటుందని చెప్పవచ్చు. ప్రథమార్థభాగంలో మీపిల్లల ఆరోగ్య లో కొంతలోపంకల్గడంవల్లా, తదితర కారణాలవల్లా మీమనస్సుకు కొంత అసంతృప్తికలిగినా ద్వితీయార్థభాగంలో మాత్రం మీరు ఆశించినదానికంటెఎక్కువ ప్రయోజనమే మీకు అన్నివిషయాలలోనూ కనుపించటంచేత మీ రెంతో హాయిని పొందగల్గుతారు. ద్వితీయార్థ భాగంలో మీయింటికి మీసన్నిహితబంధువులూ, మిత్రులూ విద్యేయులమూ వారిని మీరు ఎంతగానో ఆదరించి వారి మన్ననలను పొందటమూ మీరు అవదానాన్ని కలిగిస్తాయి. మీరీవారపు ప్రథమార్థభాగంలో తలపెట్టిన కార్యక్రమాలు తాత్కాలికంగా వాయిదావేయబడినప్పటికీ మీరేమీ చింతించవలసిన పనిలేదు. ద్వితీయార్థభాగ లో మీరువాటిని పంతో విజయవంతంగా కొనసాగించగల్గుతారు. మీరీవారమంతా ఉన్నతస్థాయిగల వ్యక్తులతో కలసిమెలసి తిరుగుతూ సమాజంలోని మీస్థాయినిగూడా మరింత ఉన్నతం చేసుకొనటం జరుగగలదు. మీఆర్థిక పరిస్థితి ఈ వారంలో మీకెంతో సంతృప్తినీయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు. కాని ఈ వారారంభంలో మీకు తప్పక మీచేతికందుతుందనుకున్న డబ్బు ఏదో కారణాలవల్ల నిలిపివేయబడుతుంది. కాని వారమధ్య లో మాత్రం తప్పక మీకవసరమైనడబ్బు మీకులభించడం మీ అవసరాలు సంతృప్తికరంగా గడచిపోవడం మీరు గమనించగల్గుతారు. మీవృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ, ఈ వారంలో లాభదాయకం కాజాలవు. మీకీవారం లో మీ కుటుంబమందలి వ్యక్తుల ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్త వహించగా అవసరమే కాగలదు.

ధనుస్సు

(మూల పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఈవారారంభ లో మీరుకొంత వ్యతిరేక పరిస్థితుల నెదుర్కొనవలసివచ్చినప్పటికీ మేము చింతించవలసిన పనిలేదు. క్రమక్రమంగా వారమధ్యంనుండి అనుకూలపరిస్థితులేర్పడి మీ కార్యక్రమాలు పాలు మీకు విజయాన్నిచేకూర్చి లుగుతాయి. మీరు తలపెట్టిన పనికి ముందు విఘ్నాలే ఏర్పడవచ్చు. మీ మ్మ ల్ని చిక్కులపాలు చేయాలని కొంతమంది ప్రయత్నించవచ్చు. కాని మీప్రయత్నవేదీ విఫలం కాజాలదని దృఢంగా విశ్వసించండి. ధైర్యంతో ఆత్మ విశ్వాసంతో ముందుకు నడవగల్గితే ప్రతి విషయంలోనూ విజయం మీకే అభిస్తుంది. కాని మీరెవ్వరితో ఏవిధమైన సంభాషణలు జరిపినా చాలా జాగ్రత్త వహించి యుండటమే అవసరం. మీ ఆరోగ్యం లో లోపం కలుగకుండానూ జాగ్రత్తపడవలసి యుంటుంది. మీ కుటుంబపరిస్థితులు మీకు సంతృప్తినీయగలదిగానే ఉంటాయి మీ మంచితనాన్ని గ్రహించిన వ్యక్తులు మీకు తప్పక సహాయంచేస్తారు. మీపిల్లల వల్లకూడా మీ మనస్సుకు ఆనందం లభిస్తుంది. మీ ఆర్థిక పరిస్థితివారమధ్యం నుండి అభివృద్ధిని సూచించగల్గుతుంది. వారారంభంలో కొలదిగా ఆర్థికఇబ్బంది కలిగినా మీరేమీ ఆందోళనచెందవలసిన అవసరంలేదు. ధనాభావం కారణంగా మీ కార్యక్రమాలానిలచిపోవటమంటూ జరగదు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి కోర్టుకు సంబంధించిన వ్యవహారాలూ స్పెక్యులేషనూ ద్వితీయయార్థభాగంలో విజయవంతం కాగల్గుతాయని నమ్మవచ్చు.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 శ్రవణం ధనిష్ఠ 1,2)

ఈవారపు ప్రథమార్థభాగ లో మీరు ఎదురుచూచిన డబ్బుఏవో కారణాలవల్ల మీ చేతికి అందకపోవచ్చు. తప్పనిసరిగా అధికమైన మొత్తాలలో మీ రు ధనవ్యయం చేయవలసియుండటంవల్ల కూడా మీరు కొలదిగా ఆందోళన చెందటం జరుగవచ్చు. కాని ద్వితీయార్థ భాగంలో మీకు అందవలసినడబ్బు తప్పక అందుతుంది. మీ యిబ్బందులన్నీ తీరిపోతాయి. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయని చెప్పటంలో సందేహంలేదు. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ కూడా ద్వితీయార్థ భాగంలో మీకు ఏకొంతయినా విజయాన్ని తప్పకసాధించిపెట్టగల్గుతాయి. ఏదో కారణాలవల్ల మీ కుటుంబమందలి [illegible]

(శివ పేజీ తరువాయి)

కుంటూ వుంటూంటే"! అని మా ఫ్రెండ్సుతో అంటే వాళ్లన్నారూ: "ఏమే రాధా! నీకావ ప్యాన్సైతే నీవు గోల్డుమెడలు సంపాదించినట్లు గంతులు వేస్తావేమే" అని మా కావ సంతోషం వాసంతోషంకాదా! — అన్నాను. అబ్బో ఈమెగారు కావమీద తగ్గనైనా వాల నీయటంలేదే! "ఎవండీ? రాధాదేవి" గారని అటలుపట్టించారు చూడు. కావా! నీ ఆనందం నాదికాదా! అవునుమరూ కావా నీకేం [illegible] కుటుంబేసేది? నాకంగర పమందని నీకు కాస్కొగా ఇచ్చేది. నా ఉగర నాది అనేటిది ఎప్పుడో నీవు తీసికొని పోయావు. ఆ నా హృదయం నీదగ్గరే ఉంది. దానికి ప్రతియాంగా నేను యీలేఖ [illegible] నన్ను నా కావ ప్రేమతో

నీ

రాధ-

రవి ఉత్తరం చదివి తన హృదయానికి హత్తుకున్నాడు మరల తీసి నాల్గు తడవలు చదివి తన జైబులో పెట్టుకున్నాడు. రాధలేఖ రవికి గాఢమైన ప్రేమ తన ప్రేమను వ్యక్తంచేయటానికి ఎన్నిసార్లో ప్రయత్నంచేశాడు. ఉత్తరాల రూపాన ఎన్నో ప్రణయలేఖలు వ్రాసినా అవి పోస్టుచేయలేదు. దానికి కారణం లేకపోలేదు. రాధ క్రిందటిసారి ఉన్నంత చనువుగా తన గతజీవితం లో చూడలేదు. రాధ అందరవాదిగా తన ప్రేమ సమాచారములు వ్రాసి రవిని తేమసమాచారములు అడిగేది దానికి ప్రత్యుత్తరంగా కేవలం సంగతులు క్లుబర్లుమాత్రం రాసేవాడు రవి ఇప్పుడు రాధే తన హృదయం విప్పిచెప్పినప్పుడు ఇక తనకెందుకు భయం. స్త్రీ తన హృదయాన్ని ఒక పురుషునికిఇచ్చి ఆ పురుషుని ఆప్యాయతను ప్రతిఫలంగా యాచించినప్పుడు పురుషహృదయం ఎంతటి ఆనందాన్ని పొందకలుగుతుందో ఇప్పుడు రవికి తన జీవితం లో మొట్టమొదటిసారిగ తెలిసివచ్చింది— ఆ ఆనందం శాశ్వతంగా నిల్చుకోవాలని ప్రతిమానవుడు ఎంతటి కాలత్రయం పాటుపడతాడో ప్రస్తుతం రవి అంతటి కాలత్రయం పడుతున్నాడు. రవి ఎవరెస్టుశిఖరం ఎక్కినంత మహదానందం పొందాడు. అతని చిరకాంక్షనెరవేరింది రోజు.

రిజల్టు తెలిసినయ్ రాధ, రాణి, కుసుమలకు నెరండుక్లాసు వచ్చింది. మిసిపేరం మామూలుగ వాసైంది. అప్పుడే మూడవ సంవత్సరం క్లాసులు ప్రారంభమైనవి. అందరూ కాలేజికి వెళ్లుతున్నారు. కాని రాధ మాత్రం చాల కోపంగాఉండే రోజు కుసుమ అడి

మలుపులు

సంగతులూ లేవుచట్టుబండలూ లేవు పదిరోజులనాడనంగా బావకు ఉత్తరం రాశానా! అది చేరిందోలేదో తెలియదు. తన దగ్గర నుండి ఉత్తరమైనా రాలేదు. ఇవ్వాళ టపా చూసి కోపంగా బావకు ఉత్తరం వ్రాస్తాను- అని రావే పోస్టుమాన్ వచ్చి లెటరు కాళ్లలో చాలా లెటర్సు పెట్టి వెళ్లాడు. మొకు అన్ని లెటర్సులో ఒక ఉత్తరమన్నా మరవేసిన ఉడకపోదు - అటూ రాసిన కుసుమ చేయిపట్టుకొని లాక్కుపోయింది. రాధకి లెటరు వచ్చింది. రాధ కొంచెము నిరాశచెంది ఇంక వెతకలేదు. కుసుమ మాత్రం కొంచెం టపికి వెతుకుతోంది. ఉన్నట్టుండి రాధా! అని గట్టిగా అరుపుకేకపెట్టింది. పరిధ్యాన్న లో వున్నరాధ సంగతి తెలియక ఎంటి కుసుమా! ఏమైంది-అంది అమాయకంగా.

ఏమిటేమిటి ఎరిగెగమా! ఇటు చూడు నీకే తెలుస్తుంది- అంది కుసుమ అనునయంగానే.

ఆలే! నాకు ఉత్తరం వచ్చిందే అని రాధ లెటరును లాక్కోపోయింది.

ఊరు పేరూ! అమ్మాయిగారికి ఎంత ఆశ! ఉడికించే దోరణిలో అంది కుసుమ.

సరే! నీవే చదివి వినిపించు. నా కివ్వద్దులే అంది రాణి పడుతూ రాధ పాంచ!

ఆం! అట్లారా దారికి!- మరి నెత్తిన కూర్చోక! సరే విను. ఇదిఒక ప్రణయగాథ సుమధుర డిలీక. రాధాపల్లి ఖుణని ప్రియ ప్రవతీ! రవి హృదయం వీచిక-అటూ రాధ ను ఉడికించింది కుసుమ.

రాధ "సరేలే చదవు" అన్నట్లు చూచింది.

"ఇది మామూలు ప్రణయ గాథ కాదు. మహత్తర ప్రణయ గాథ"- తెల్పి రాధ అన్నట్లు చూచింది కుసుమ.

"ఆయితే నాకు యివ్వవా" అని ప్రాధేయపడు తున్నట్లు చూస్తూంది రాధ.

"ఏం, ఎందుకివ్వాలి" అని తీవ్రంగా తల ఎగురవేసింది కుసుమ.

"పోనీలేవే కుసుమా! చదివి వినిపించవే" అన్నట్లు జాలిగ చూస్తూంది రాధ!

సరేలే. నేను చదివి వినిపిస్తాను నీవు విను. కాని ఇప్పుడుకాదు ఇంటికి వెళ్లిన తరువాత.

'ఏం, తెల్పిందా? ఇది కాలేజ' - అని అధికార స్వరాన పల్కింది కుసుమ.

"సరే! అంతే కాలులే" అన్నట్లు వృత్తుతతో చూచింది రాధ.

క్లాసు కిమెన్సు అవుతుంటే ఇద్దరూ క్లాసుకు వెళ్లారు.

* * *

కాలేజి నుండి ఇంటికి వచ్చారు. మరునాడు ఆదివారం కావటంచేత సరదాగా గడపుదామని రాధా, రాణి, కుసుమ చేరారు. కేంటీనుకు వేరే తనకు యింటిదగ్గర పనిఉందని వెళ్లిపోయింది కాసేపుకూర్చొని. రేడియో ఆన్‌చేసి త్రిమూర్తులు కాఫీని చప్పరిస్తూ ఏవో మాట్లాడుకుంటూ టక్కుటేనప్పుడంతలో "చిటపట చినుకులు పడుతూంటే, చెలి కాదే సరసనుంటే, చెప్పలేని హాయి ఎంతో చెప్పగ ఉంటుందోయి." పాట వినపడుతుంది. అది సరేగాని ఇందాకటి ఉత్తరం చదవ్వా? గోముగా రాధ అడిగింది కుసుమను.

"రాధా!

నీవురాసిన ప్రథమలేఖ చేరింది చాల సంతోషము మీ నల్లురుకూడా పాల్గొనడం మీకు నా హృదయపూర్వక ఆనందనలు. మీ ఉత్తరాల భవిష్యత్తు కనేసదా ఆ భగవంతుని ప్రార్థించుచున్నాను. తరువాత నా లా శాంకు నీకు నీ ప్రతిఅక్షరం లో నీ ప్రతిబింబాన్నే కనులచిందుగ చూశాను. నీహృదయాన్ని నేను తీసికొని వచ్చానని రాశావు కాని నా హృదయం నీ దగ్గరే పదిలపరచి వచ్చాను. ఇక నేనుమటుకు నీకు ఏమి కాన్క ఇస్తాను. రాధా! నేనే నీ సర్వస్వం అయినప్పుడు ఇక నాదిఅంటూపోకి మిగలనప్పుడు. నేను నీకు "నేనుగా" ఏమి ఇవ్వగలను. విత్ యువ్ జెస్ట్ ఆఫ్ లక్ శాంక్సు టుదిరెస్ట్.

నీ, రవి

ఉత్తరం చదివి రాధకు ఇచ్చింది. ఊహలో లాల్లో తేలిపోయే రాధను "ఏమండీ రాధాదేవి"గారు ఇక మీరు మాకు ఏమీకారా! ఏదోఏదో లోకాల్లో తేలిపోతున్నారు. మమ్మల్ని కూడా కొంచెం చూడండీ! మమ్మల్ని పూర్తిగా మరచిపోకారా? అని ఆటలు పట్టించారు, రాణి, కుసుమాన్నూ. తల ఆడించింది రాధ.

"పాన్సే! మీ పెండ్లికి అయినా పిలుస్తావా! అన్నది రాణి.

"నీవురాకుండా అసలు పెండ్లి ఎట్లా జరుగుతుంది పెండ్లి కొడుకురాకపోయినా కత్తికి కామిరంకట్టి అయినా పెండ్లి చేసుకుంటాను; గాని నీవు కునుక "రాకుండ ఎట్లా చేసుకుంటానే" అంది రాధ. నవ్వుకున్నారు ముగ్గురూ.

* * *

ఏమండీ! మిమ్మల్నే! ఈరోజు పెందరాళేండి. ఎదన్నసినిమాకువెళ్లదాం! అన్నట్లు "దిల్ ఏక్ మందిర్" మళ్లా వచ్చిందంట-అంది రాధాదేవి కోటుజత్ పెట్టుకుంటూన్న రవినిచూచి.

అట్లాగేనండీ! దేవిగారు ఆజ్ఞ వేసిందంటే తప్పాతు జరగకుండాపోతోందా? చిత్తం! అన్నాడు రవి కొంటెగ రాధ వైపు. మీద చిటికేసి. సరేకాని! మీ పెందరాళేకుదిరేదీ! అ టూ [illegible] కోటుజత్ పెట్టుకుంటూ రాధా [illegible] అట్లానే రాధా అటూ [illegible] చేశాడు కాంపౌండు. రవి కారును డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళాడు.

* * *

ఇంటిలో చిన్నరాణి స్నేహితురాలు కవ పడితే ఇద్దరూ కాస్త కాలేజీలో లోకాభిరామాయణ లోపండి ఇంటికి వచ్చేసరికి రాత్రి 7 గంటలు. ప్రయాణపు అలుకపూనే ఉన్నారు. ఇప్పుడే వస్తూనే "రాధా కొంచెం అలస్యం అయింది. సారీ రాధా నిన్ను ఒక్కదాన్నే సమయానికి రాలేకపోయాను. ఏకాంతంగా నిరీక్షిస్తున్నావు ఈ కాంతుని కొరకేనా రాధా! అరే! కోపం లోపంచేస్తున్నారా! నిన్ను చూస్తే కవితధం కవనీయంగా పొగుగుతున్నది రాధా. ఈ కోపంలో నిన్నుచూస్తుంటే నాకు చాల సరదాగ ఉంటుంది రాధా! అల్లరిగ నీవలిగినవంటే ఎంత అందంగా ఉంటావో నీకు తెలుసా! అప్పటికి రాధా పలుకు లేదు. ఏయ్ రాధా, ఏమిటంత పొగరు. ఉలుకు పలుకు లేకుండా ప్లీజ్!" ఒక్కసారి మాట్లాడవా రాధా!/ అని ప్రాధేయపడ్డాడు. నీతోటి మాట్లాడకుంటే నాకేం తోచదు రాధా!

"అబ్బ... ! ఎంత మొండిరాజాబు. కాదు గజమొండి. ఎందుకు రాధా నన్ను ఇట్లా ఉడిపిస్తావ్? అలస్యంగా వచ్చాను. నిజమే వచ్చి, భక్తా! ఇదుమంత ఆలస్యం అయిందని మొర పెట్టుకుంటూంటే ఏమిటా కోపగ జవంకి అలస్యాలయిందనినజమే. ఇప్పుడు నన్ను ఏం చేయమంటావ్? అందుకు అనుకున్నవిధంగా అరుగుంజీలుతీయనా! పాపం నాయకుడు నానా అవస్థ పడి ఆ గయ్యాళిని దారికి తెచ్చి బండిని గాడిలో

(మిగతా రేవ పేజీలో)

have YOUR LISTENING BEAUTY
Kamalrad
TRANSISTORS
NOTED FOR TROUBLE FREE PERFORMANCE
AVAILABLE ON CASH OR INSTALMENTS
MODERN ELECTRONICS
BANK ROAD—HYDERABAD

వివాహములు, అన్ని శుభకార్యములకు
అందమైన "బారెలు"
మరియు పసందైన సూటింగులకు
ఫ్యాషన్స్
పార్క్ లేన్, ఫోన్: 72258, సికింద్రాబాద్
స్త్రీ పురుషులకు నమ్మకమైన టైలరింగ్

ఇప్పుడు హెచ్చు గుణకారిగా చేయబడింది
పురాతనమైన పేరుగాంచిన
ధూతపాపేశ్వర్ ఔషధము
శిలాప్రవంగ్ (ముత్యములు చేర్చబడినది)
చల్లనిది, ఉపశమనకారి, శక్తిప్రదాయిని
ప్రఖ్యాతిగాంచిన ధూతపాపేశ్వర్ ఔషధము శిలాప్రవంగ్‌లో యిప్పుడు సరియైన పాళ్లలో సుత్య భస్మము చేర్చబడినది. అందువలన, అది హెచ్చు గుణమును కలిగిస్తుంది.
పెద్ద కెమిస్టులు మరియు డ్రగ్గిస్టులు వద్ద అన్ని చోట్లా లభిస్తోంది.
ధూతపేశ్వర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
పన్వేల్ — బొంబాయి
SHILAPRAVANG
భారతదేశమంతటా డీలర్లు కలరు
బ్రాంచీలు మరియు డిపోలుగల చోట్లు:- బొంబాయి. గిర్‌గామ్. కల్‌బాదేవి. నాగపూర్. జబల్‌పూర్. ఢిల్లీ. ఇందోర్. హైదరాబాదు. పూనా. కొల్హాపూర్. హుబ్లీ. బెంగుళూరు.
STUSA 7/66

(మీ జాతక చక్రము ఉన్న యెడల దీనితో జతపరచండి)

కూపను

పేరు ... ...

జన్మస్థలము, సమయము తేదీ ... ...

ప్రశ్న వ్రాయుచున్న సమయము తేదీ ... ...

ప్రస్తుతపు వృత్తి మరియు చిరునామా ... ...

ప్రశ్న ... ...

వ్యాపార సంస్థలో, ఒక నెలలో.

14. పా. వెం. సుబ్రహ్మణ్యం, మెదక్: 1970 వరకూ ఆగండి.

15. టి. మధుసూదనరావు. హైదరాబాదు:- సందేహం అక్కరలేదు.

16. పి. శ్రీనివాసరావు. హైదరాబాదు:- ఆషాఢం.

17. కె. రాంరెడ్డి. కుకట్ల:- కాలేదు.

18. బి. కృష్ణమూర్తి. చేర్యాల, సందేహిస్తుంటే.

19. రా. సుధాకర్, జనగామ: కొద్ది కాలంలోనే.

20. డి. శాలివాహ్, దేవరకొండ:- సెప్టెంబరులో.

21. ఎన్. జనార్దనం, ధర్మసాగరం:- నవంబరునుండి.

22. శ్రీమతి సత్యవతి, కరీంనగర్:- అయిదారు నెలలు ఓపికపట్టాలి.

23. సి. అరుణాదేవి. కరీంనగర్:- అదృష్టదేవత తప్పక అనుగ్రహిస్తుంది.

24. కె.ఎస్. ప్రసాద్, గయడపల్లి:- ముందు బి. ఎస్ సి. పూర్తికానీయండి.

25. సి. అశోక్ కుమార్, హైదరాబాదు:- రెండవశ్రేణిలో

26. నేతి చంద్రశేఖర్, హైదరాబాదు:- అవుతారు.

27. సి. నర్సయ్య, రామాయంపేట: ముందు ఉద్యోగంలోచేరి తర్వాత పెళ్లిమాట ఆలోచించండి.

28. ఆర్. మోహనరావు, సికింద్రాబాద్ తృతీయశ్రేణిలో.

29. ఎం. బాలప్రహ్మణ్యశాస్త్రి, మేడిచర్ల: సెప్టెంబరులో.

30. పి. యస్. రావు, హైదరాబాదు: సందేహం ఎందుకు?

31. ఎస్.వి. సుబ్బారావు, కెల్లంపల్లి: నమ్మకంలేదు.

32. ఎ. శంగయ్య, చేర్యాల: ఆగస్టులో దొరకవచ్చును.

33. టి. కృష్ణమూర్తి, చేర్యాల: సందేహిస్తూంటే మీరేవసీచేయలేరు.

34. బి. కృష్ణమూర్తి, చేర్యాల: 1969లో.

35. నీతికుంట ముత్యం, నీతికుంట: సెప్టెంబరులో కావచ్చును.

చిత్రభూమి

మాస్కోలో "త్రిస్రకసమ్" కు అనధికార ప్రశంస

మాస్కో అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో రష్యా నిర్మించిన "దిఆర్మిస్టు" అనేచిత్రానికి, హంగేరీ నిర్మించిన "ఫాదర్" అనే చిత్రానికి కలిపి ప్రథమబహుమతి అభించింది. 1966లో కూడా ఈ రెండు దేశాలు కలిసికలాగే ప్రథమ బహుమతిని సంపాదించాయి.

ఉత్తమ నటుడుగా బ్రిటిష్ చిత్రం "ఎక్యూకఫీర్ ఆఫ్ సీఎవ్"లో నటించిన పాల్ స్కఫీల్డ్ ఎన్నికైనారు. ఉత్తమనటిగా "అప్ అండ్ డౌన్ సిడ్ స్టేర్" కిసి "నటి కాండీ డెన్నీస్, నార్వేనటి గ్రునెట్ మోల్వింగ్ (స్టోసాఫాల్స్ ఇన్ లవ్) ఎన్నికైనారు.

భారతదేశం తరఫున పోటీ చిత్రంగా ప్రదర్శించిన "త్రిస్రకసమ్" చిత్రానికి ఒక సోవియెట్ సంస్థ ప్రత్యేక బహుమానాన్ని ఇచ్చినది.

తక్కువ నిడివి చిత్రాలలో వియత్నాంగ్ వారి "కూటి గెరిల్లాస్" అనే చిత్రం, ఉత్తర వియత్నామ్ వారి "డిగేట్స్ ఆఫ్ ది విండ్" చిత్రానికి స్వర్ణపతకం లభించినది. ఈ వర్గంలో రెండవ బహుమతి సోవియెట్ చిత్రం "ఎస్ ఎసిక్ ఆఫ్ ఎరప్షన్ మదర్" అనే చిత్రానికి లభించినది. క్యూబా చిత్రం "హోలాయ్ ట్యూసిడే 18" చెకోస్లావేకియా చిత్రం "మ్యాన్ అండ్ రాక్స్" ప్రశంసా పత్రాలు పొందినవి.

కథా చిత్రాలలో బల్గేరియన్ చిత్రం "డివియేషన్"కు ప్రత్యేక బంగారు పతకం బహూకరించారు.

కాలల చిత్రంలో జపాన్, రష్యా కలసి నిర్మించిన "లిటిల్ ఫ్యూజిటివ్" ఉత్తమ చిత్రంగా ఎన్నికైనది.

* * *

హిందీ "ముదుబిడ్డ" లో తెలుగునటి జమున

అనుపమ ఫిల్మ్స్‌వారు తాము లోగడ తెలుగులో నిర్మించిన విజయవంతమైనచిత్రం "ఇద్దరుబిడ్డ" ఆధారంగా హిందీలో నిర్మిస్తున్న చిత్రంలో తెలుగునటి జమున ముఖ్యపాత్ర నిర్వహిస్తున్నది. ఈచిత్రంలో రాజేశ్ ఖన్నా శశికళ, నిరూపారాయ్ మొదలగువారు నటిస్తున్నారు. విశ్వామిత్ర ఆదిల్ సంభాషణలు వ్రాశారు. కైఫీఆజ్మీ పాటలు వ్రాశారు, మదన్ మోహన్ సంగీతదర్శకులు. దర్శక నిర్మాత కె. బి. తిలక్.

* * *

అత్తగారు-కొత్తకోడలు

లోగడ వామా మూవీస్ బేనర్ క్రింద "మా వదిన" చిత్రం నిర్మించిన కె. బాబూరావు కల్పనా చిత్రమనే కొత్త బేనర్ క్రింద "అత్తగారు-కొత్త కోడలు" అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కథ మాటలు వినిపెట్టి సమకూర్చారు, దర్శకుడు ఎ. వంజీవి, ఈ చిత్రంలో కృష్ణ, చంద్రమోహన్ విజయనిర్మల ముఖ్యపాత్రలు నిర్వహిస్తారు.

* * *

ఢిల్లీలో సోషలిస్టు దేశాల చిత్రోత్సవం

అయిదు సోషలిస్టు దేశాల చలన చిత్రాల ఉత్సవం జూలై 25వ తేదీన అక్టోబరుకు "ఎర్ర తెరచాపలు" అన్న సోవియట్ చలనచిత్రం ప్రదర్శించడంతో ప్రారంభమయింది. ఈ చిత్రోత్సవం భారతీయ స్నేహసంఘ ఆధ్వర్యంలో జరుగుచున్నది. "ఎర్ర తెరచాపలు" అన్న సోవియట్ వర్ణచిత్రాన్ని ఢిల్లీ ప్రేక్షకులు ఆదివారికి ప్లాజా థియేటర్‌లో చూశారు.

"కాలువ" అన్న పోలెండు చిత్రం జూలై 26న ప్రదర్శింపబడింది. తర్వాత "మచ్ ఎడో అబౌట్ నథింగ్" (జర్మనీ ప్రజాస్వామ్య గణతంత్రం), "డాలర్ డాడీ" (హంగరీ), "లెస్ట్ లేసీ హోసు" (బల్గేరియా) చలన చిత్రాలు ప్రదర్శింపబడుతాయి.

* * *

ఫిలిం ఫ్యాన్స్ మహా సభలు

"ఆంధ్రప్రదేశ్ ఫిలింఫ్యాన్స్ అసోసియేషన్ ఆరవ మహాసభలు నెల్లూరులో ఆగస్టు 19, 20 తేదీలలో జరుగుతాయి. 19వ తేదీన మహాసభలకు రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి (శ్రీ) కొండాలక్ష్మణ్ ప్రారంభోపన్యాసం చేస్తారు. 21వ తేదీన ముఖ్యమంత్రి (శ్రీ) నీలం సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగే సభలో యు. పి. గవర్నర్ (శ్రీ) గోపాలరెడ్డి బ్యాలట్ విశేషతల సినిమా థియేటర్లు ప్రారంభిస్తారు.

స్థానిక అసోసియేషనులు కార్మిక వర్గాలు వెంటనే సమావేశమై ఎన్నికైన ప్రతినిధులు ఎన్నుకుని (శ్రీ) టి. ఎ. పద్మనాభరావు నెల్లూరు ఫిలింఫ్యాన్స్ అసోసియేషన్, 229 దండువారి వీధి నెల్లూరు అనే చిరునామాకు ఒక కాపీని, రాష్ట్ర కార్యాలయానికి మరొక కాపీని పంపాలని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి (శ్రీ) తుర్లపాటి కుటుంబరావు కోరుతున్నారు.

కృష్ణావతారం చిత్రానికి యుద్ధదృశ్యాలు

కాంతారావు విక్టరీ వారి శ్రీకృష్ణావతారం చిత్రానికి జలవిలవాహినీస్టూడియోలో కురుక్షేత్రయుద్ధం దృశ్యాలను కాశీయెస్సన చిత్రీకరించారు.

ఈచిత్రంలో ఎన్. టి. రామారావు శ్రీకృష్ణుడుగా, రామకృష్ణ అర్జునుడుగా, నగ వారాయణ దుర్యోధనుడుగా, నటిస్తున్నారు. ఇతర పాత్రలలో ఎల్. విజయలక్ష్మి, కృష్ణకుమారి, శశికళ, సూర్యకాంతి, సత్యప్రియ, ముక్కామల, భానుప్రకాశ్, మిక్కిలినేని లింగమూర్తి, ఎం. కృష్ణమూర్తి నటిస్తున్నారు.

కె. కామేశ్వరరావు చిత్రానికి దర్శకుడు. సముద్రాల రాఘవాచారి కథా సంవిధానం, సంభాషణలు రచించారు. పాటలు సి. నారాయణరెడ్డి. సముద్రాల, సంగీతం టి. వి. రాజు. కెమెరా అన్నయ్య.

* * *

తెలుగు సినీరంగానికి మరో హీరోయిన్

కన్నడ నటి చంద్రకళ శ్రీరాధాకృష్ణ ప్రొడక్షన్స్ వారి తెలుగు చిత్రం "ప్రతీకారం"లో ముఖ్యపాత్ర నిర్వహిస్తున్నది. గోల్డెన్ స్టూడియోలో ఈ చిత్రంషూటింగ్ జరుపుతూ సాగుతున్నది.

చంద్రకళ కూచిపూడి నృత్యంలో ప్రావీణ్యం సంపాదించి ఆమె తండ్రి నిర్మించిన "బంగారు బిలియ పాపలు" అనే కన్నడ చిత్రంలోను "సుబ్బశాస్త్రి" అనే మరో కన్నడ చిత్రంలోను నటించినది.

ప్రతీకారంలో సత్యరాజుతో జంట హీరోయిన్ ఈ చిత్రంలో పరవాజ్, శోభన్ బాబు జంటహీరోలు.

బెంగాల్ కరువుపై రాయ్ చిత్రం

1948 బెంగాల్ కరువుపై సత్యజిత్ రాయ్ ఒక చిత్రాన్ని నిర్మించనున్నారు రాయ్ ప్రస్తుతం దర్శకత్వం వహిస్తున్న "చిడియాఖానా" పూర్తికాగానే ఈ కొత్త చిత్రం షూటింగ్ ప్రారంభిస్తారు.

సౌమిత్రచటర్జీ హీరోగా నటిస్తారు. హీరోయిన్‌గా కొత్త అమ్మాయిని పరిచయం చేస్తున్నారు.

అసనీసంకేత్ అనే పేరుతో నిర్మించే ఈ చిత్రానికి విభూతిభూషన్ తెలుగీకథ వ్రాశారు.

ఆకలిమృత్యువు తాండవిస్తుంటే కుల మతవిభేదాలు నశించి పోయాయని రాయ్ ఈ చిత్రంలో చూపదలచారు.

* * *

చెఖోవ్ కథానిక ఆధారంగా చిత్రం

"సరం చచ్చిన జీవితం పట్ల ప్రజలో జాగుప్సానుకలుగజేసి మీ కథానికల ద్వారా గొప్ప సేవచేస్తున్నారు"

అంటన్ చెఖోవ్‌కు మాక్సిమ్ గోర్కీ ఒక లేఖలో వ్రాసిన యీ విషయం చలన చిత్రంగా తీయడానికి 70 సంవత్సరాల అనంతరం "ఇయోనిచ్" అనే చెఖోవ్ కథానిక ఎందుకు ఎన్నిక చేయబడిందో తెలియజేస్తుంది.

ఆ కథలోని దిమ్రిత్ ఇయోనిచ్ స్టార్స్కీ అనే గ్రామ వైద్యునివంటి హీన జీవితాన్ని ఎంతమందో అనుభవించియుంటారు. ఇ. జై ఫిల్మ్స్ తీసిన చలన చిత్రం చూస్తే మీకు అలా అర్థమవుతుంది. "స్వాధ్యమసే ఉకిలోకి దిగబడిపోకు" మూస్తాత్వానికి వ్యతిరేకంగా "పోరాడు" అన్న అర్థ సందేశం చిత్రములో కళ్లకు కట్టినట్లు కనబడుతుంది.

ఒక యువకుడు మొదట్లో ఉన్నతాశయాలతో ఒయలు దేశమంచితాశాలు చేయాలని ఉవ్విళ్లూరుతూ ఉంటాడు. కాని చివరికి జాగుప్సాకరమైన జీవితం గడపుతున్నవాడుగా తయారవుతాడు.

దర్శకుడు జై ఫిల్మ్ ఆదివరకుకూడా ఒక చెఖోవ్ కథను చలన చిత్రంగా ఎయారు చేశాడు. ఈయన ముత్తం పద్దెనిమిది చలన చిత్రాలకు దర్శకత్వం వహించారు.

కార్మిక సమస్యలపై చలన చిత్రాల అంతర్జాతీయ పోటీ

మాంట్రియాల్‌లో ఆగస్టు 11నుండి 15వరకు జరగనున్న కార్మిక చలన చిత్రాల అంతర్జాతీయఉత్సవానికి వివిధ దేశాలనుండి 60చిత్రాలుపోటీకివచ్చాయి.

కార్మికసమస్యలను ఆధారంగా చేసుకొని నిర్మించిన ఈ చిత్రాలు వివిధ దేశాలకు చెందిన కార్మికులు, ఆర్థికసంఘటనలు, విద్యావిషయక చిత్రాలు, పరిశ్రమలలో ప్రమాదాలు తదితర అంశాలు ఈ ఉత్సవాలలో ప్రదర్శిస్తారు.

మొదటిరోజున కెల్టియం చిత్రాన్ని "ఆదివారినాడేకాదు గురువారినుకూడా వాడుకు దాము" అన్న చిత్రాన్ని ప్రదర్శిస్తారు. ఇది ఒక లాటిన్ కార్మికుడి జీవితాన్ని గురించిన చిత్రం.

ఆఖరిరోజున మార్టెనీ మార్టెనియాన్ నటించిన ఇటాలియన్ చిత్రం "బ్రంకా"ని ప్రదర్శించడంతో ఉత్సవం ముగుస్తుంది.

పోటీలో కాలిఫోర్నియా నుండి "డెరోల్ట్రిం" రేపటి ఆదలు నేడే "అసిరెడ్ మ్రాలు సర్టియస్" స్వర్గంలో కాలి దారి... అనే చిత్రాన్ని పంపాయి.

ఇంగ్లాండ్, ఫిలిప్పీన్స్, జర్మనీ, ఇటలీ, ఆస్ట్రేలియా, ఫిన్‌లాండ్, ఇజ్రాయిల్, పోలండ్, ఇరాన్ కూడా చిత్రాలను పంపాయి. కొరియా 20చిత్రాలు పోటీకి పంపినది.

* * *

ముఖేష్ విదేశ పర్యటన

సుప్రసిద్ధ హిందీ ప్లేబాక్ గాయకుడు ముఖేష్ వెస్టిండీస్ కచేరీలు చేయడానికి సాగనున్నారు. మాస్కో చలన చిత్రోత్సవాలలో శ్రీకృష్ణ ప్రదర్శించిన పాటతో అక్టోబరు నుండి వెస్టిండీస్ లో 45 రోజులపాటు ఆదేశంలో పర్యటిస్తారు. ముఖేష్‌వెంట గాయని ఉషా కోట్నీస్ వంటివారు సంగీతకారులు ఉన్నారు.

* * *

సముద్రాల రాఘవాచారికి భార్యా వియోగం

సుప్రసిద్ధ తెలుగు రచయిత సముద్రాల రాఘవాచారి శ్రీమతి రత్నమ్మ జూలై 22వ తేదీన పరమపదించారు. ఆమె వయస్సు 60 సంవత్సరాలు ఆమె వల్ల కొంతకాలంగా ఆమె అస్వస్థులుగా ఉన్నారు.

నిర్మాత దర్శకుడుగా అశోక్‌కుమార్

అశోక్‌కుమార్ తనస్వంత బేనర్ క్రింద ఒక చిత్రాన్ని నిర్మించడమేకాక దానిలో నటించడంతోపాటు దర్శకత్వ బాధ్యతలు కూడా చేపడుతున్నారు.

* * *

'జీవన్‌సాథీ' షూటింగ్ ప్రారంభం

విజయ్ ప్రొడక్షన్స్ తట్టమన్ కలర్ చిత్రం 'జీవన్‌సాథీ' షూటింగ్ ఇటీవల బొంబాయి రూపీ కాలా స్టూడియోలో ప్రారంభమైంది.

సూరజ్ ప్రకాశ్ దర్శకత్వంలో తయారవుతున్న యీ చిత్రంలో శశికళ బలరాజ్‌సాహ్నీ దమల్ ప్రభృతులు నటిస్తున్నారు. సంగీతం కల్యాణ్‌జీ ఆనంద్‌జీ నీరజ్ అనే మాతృనటుడు చిత్రంలో పరిచయం చేస్తున్నారు.

సినిమా డైరీ

గుటకాన్	—	శ్యామా విజయం
దమల్	—	శ్యామా విజయం
అ. బలి	—	దేవుని గెలిచిన మానవుడు
రాజేశ్వర్	—	మరపురాని కథ
దిల్జాద్	—	ఒకే ఒక్క పూల్ కథలే
దీపక్	—	దేవుని గెలిచిన మానవుడు
సాగర్	—	మరపురాని కథ
ప్రకాశ్	—	మరపురాని కథ
పారిజాత్	—	శ్రీ మ. మల్
రాయల్	—	గునాహోగోనాదేవతా
అమరా	—	హాల్ రోర్ పతకం
అశోక్	—	ఊంచెలోగ్
ఆశా	—	గుసెహ్‌గార్
నవరంగ్	—	మెహర్బాన్
లిఫ్ట్	—	గుసెహ్‌గార్
నిర్వాణ	—	చందన్ కాపాలాకా
వ్యవహార్	—	గుసెహ్‌గార్
కమాండ్	—	ఒకటుంటేగమ్
బ్రహ్మ	—	చందన్ కాపాలాకా
పూజా	—	ఫాల్ ఆఫ్ రోమన్ ఎంపైర్
ఎంబసీ	—	ప్రేమ్ 007 విత్ లవ్
టివోలి	—	కాపైడ్ ఇయర్స్
డిమ్ల్యాండ్	—	క్యారీ ఆన్ కాకాయ్
మాడెస్	—	స్ట్రేంజ్ ఏజెంట్
అలంకార్	—	మ్యాన్ కేజ్ ఇటాలియన్ స్టయిల్
రాక్ వాన్	—	డి మూన్ ఫ్రమ్ కిలియో

ప్రజాస్వామ్యం నేర్పుతున్నదేమిటి?

సార్వత్రిక ఎన్నికల తరువాత భారత దేశంలో జరుగుతున్న రాజకీయ సంఘటనలు భారతీయులకే ఆశ్చర్యం కలిగించుచున్నప్పుడు విదేశీయులకు సందేహం కలిగించడంలో విశేషమేముంటుంది? ఈ రాజకీయ సంఘటనలలో ప్రధానాంశం నాయకులు ఒక పార్టీని వదలి మరొక పార్టీలో చేరి పదవి సంపాదించడం పదవి ఆశించకుండా నాయకులు ఈ విధంగా ఒక పార్టీలోనుంచి మరొక పార్టీలోకి మారితే విదేశీయులకుగానీ, భారతదేశంలోని రాజకీయ విమర్శకులకుగానీ ఆశ్చర్యం ఉండదు.

ఒక పార్టీ ప్రభుత్వాన్ని పడగొట్టి తాము అధికారంలోకివచ్చే లక్ష్యంతోనే ప్రజాప్రతినిధులు పార్టీలను కడుతున్నారు. తమకు అధికారం లభించలేదనే అసంతృప్తితో కొంతమంది నాయకులు కక్షసి కోసం పార్టీలనేర్పాటు చేయడమనేది గాంధీప్రతిపాదనగానే ప్రారంభమైంది. మనదేశంలో, ఇవాళ్టి లాల్ బహదూర్ శాస్త్రిలా మరణించిన తరువాత వచ్చిన కొత్త పరిణామంగా దీనిని అభివర్ణించి, రాజకీయ నాయకులు సంకుచితదృష్టితో వ్యవహరిస్తున్నారని ఆరోపించడం సమంజసం కాదు. కేంద్రంలోని నాయకత్వం పట్ల స్థంగాలేని ఫలితంగా మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ లలో శాసనసభ్యులు ఒకపార్టీలోనుంచి మరొకపార్టీలోచేరిండం జరిగినదని తీర్మానించడం తొందరపాటే అవుతుందేమో!

గాంధీతరంలోనూ; ఆతరువాత ఇందిరాలాల్ శాస్త్రిలా పాలనాలోనూ అసంతృప్తిపెల్లుబికి నాయకులు వేరే పోయి కొత్త పార్టీలను ఏర్పాటుచేసినప్పుడు, ఏవేవో అదిశ్యాలూ సిద్ధాంతాలను చూపించి వారు అట్లాచేయడం సమర్థనీయమేన అన్నారు. కాని; ఆదర్శాలనుగానీ సిద్ధాంతాలనుగానీఎవరూ చర్చించి ఉండలేదు. చర్చించినా, వాటి ఆచరణ ఉన్నది అసంతృప్తిపెల్లుబికిన సభ్యులకు విశదంచేయడం జరగలేదు. దేనినిగురించి అసంతృప్తి? తమకు పదవి లభించలేదనే అసంతృప్తి అభిప్రాయమైన సత్యమిది. మనకుతోచిన కలిగించేవన్నీ సత్యాలుకాకుండాపోతే యేంత బాగుంటుంది?

మరచేసే పనులే సమస్యలకు మనకు ఎదురైనప్పుడు మనం ఆశ్చర్యపోవడమో, భయపడడమో జరుగుతూంటుంది. గాంధీ నాయకత్వానికి ఎదురు తిరిగి మోతీలాల్ నెహ్రూ స్వరాజ్యపార్టీని ఏర్పాటుచేసినప్పుడు, భారీ ప్రవర్తకస్వాధ్యపూరితమని ఎవరూ అభివర్ణించలేదు. "రాజకీయ నాయకుల ప్రవర్తన దిగజారిపోతున్నదనే" ఎవరు బాధపడలేదు. పైగా సమదిశోభాన్వితంతో ఆ పద్ధతిని కొంతమంది బలపరచారు. దానివల్ల అప్పుడు నష్టమే జరిగినదో మరి దేశానికి ప్రయోజనమే జరిగినదో చరిత్రకారులు నిర్ణయిస్తారు. కానీ, ఇప్పుడు ఆ అలవాటు ఒకార్థగతమవుతున్నది, విచ్చలవిడిగా విహరిస్తున్నది. దీనికి కారణమేమిటో తీవ్రవిచారించాలి. అట్టివిచారణలోపల్లో స్వకీయ ఎమ్.ఎల్.ఎ. రాయ్ వంటివేధావులు ప్రస్తావించిన ప్రశ్నలు ఎదురవుతవి. స్వార్థంలేని పదార్థం ఉంటుందా? వ్యక్తి స్వార్థాన్ని నిరసించి, ఖండించే రాజకీయ సిద్ధాంతం ఇండియావంటి దేశంలో ప్రజలను సమైక్యపరచగలుగుతుందా?... అంతమాత్రాన స్వార్థాన్ని ఒక నీతిగా, ధర్మంగా ప్రబోధించగలమా?... ప్రజాస్వామ్యం లో మాత్రమే యీ ప్రశ్నలు ఎదురవుతవి.

అందులోనూ, సామమాత్రపు ప్రజాస్వామ్యమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పద్ధతి విదేశీకపక్షిలో, స్వప్రయోజనాల దృష్టిలో అధికప్రాముఖ్యం వహించి. అధికారం చేపట్టాలని యిచ్ఛించే పార్టీ తక్కువవుతవి వోటిచ్చేటప్పుడు. ప్రభుత్వ యంత్రాంగానికి మధ్య పార్టీలనేవి ఒక అవరోధంగాను లేదా ఒక నిచ్చెనగాను ఉపయోగపడుతవి. పార్లమెంటరీ విధానమూ పార్టీ పద్ధతి ప్రయోజనకరమనీ అడాప్టేబుల్ ఆచరణసాధ్యమైన పద్ధతనీ భావించినంత కాలమూ ప్రజాస్వామ్యంలో యీ ఎగుడు దిగుళ్ళు ఉంటూనే ఉంటవి. ఈ ఎగుడు దిగుళ్ళల్లోనుంచి మంచయినా రావచ్చు. లేదా విపరీతాలయినా పొటమరించవచ్చు. వాటిని అదుపులో పెట్టేందుకే రాజ్యాంగం అవతరించవలసివస్తుంది. ఈ దృష్టితో మధ్యప్రదేశ్, హర్యానా, పంజాబ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జరిగిన సంఘటనలను పరిశీలించితే ప్రజాస్వామిక పద్ధతులలో రాజకీయం ఎలా నడపడంలోగాని, ప్రభుత్వాన్ని నిర్వహించడంలోగాని మనకు చాలినంత అనుభవం లేదనేమోనని పిస్తుంది.

హర్యానాలో కొంతమంది కాంగ్రెస్ శాసనసభ్యులు తమపార్టీని వదలి మరొక పక్షంతో చేతులుకలిపిన ఫలితంగా కాంగ్రెస్ పడిపోయినది. ప్రజాస్వామ్యంలో అట్టిమార్పు సహజమైనా కాకపోయినా ఆశ్చర్యం మాత్రంకాదు. రాజస్థాన్‌కూడా ఇట్టి విపరీతాన్ని ఎదుర్కొన్నది. అక్కడ కాంగ్రెస్ పార్టీ "ఏవో తంటాలుపడి ప్రభుత్వాన్ను" నిలబెట్టుకున్నదన్నారు. పంజాబ్‌లో అంతకంటే కూడా విచిత్రం జరిగినది. కాంగ్రెస్ ప్రతిపక్షంగా ఉన్నది. పంజాబులో ప్రభుత్వతీర్మానంపై జరిగిన వోటింగ్‌లో ప్రభుత్వం ఓడిపోయింది. కానీ మంత్రిమండలి రాజీనామా చెయ్యలేదు. శాసనసభ కొన్ని నెలలువాయిదా పడినది. తరువాత్తరువాత కాంగ్రెస్ శాసనసభ్యులకు మంత్రిపదవులనిచ్చితన వైపుకు తిప్పుకున్నారు. ఇంతజరిగినా మరి యీ సంగతిని పార్లమెంటులో ఆనాడెవరూ ప్రస్తావించకపోవడానికి కారణమేమో తెలియదు.

ఇక పశ్చిమ బెంగాల్ సంగతి సరేసరి శాసనసభ్యులు సభలో కొట్టాడుకొనడం కాదు పోయినది వ్యవహారం. యునైటెడ్ ఫ్రంట్ శాసనసభ్యులలో ఒకరిని కాంగ్రెస్ శాసనసభ్యుడు తన ఇంట్లో దాచిపెట్టడం దీనికి కారణమని అంటున్నారు.

ఆయా సంఘటనలలో కనిపించేదేమిటి? సిద్ధాంతాల పట్ల మక్కువ కారణంగా యీ సంఘటనలు జరిగినవనగలమా? ప్రజలకు సేవ చెయ్యాలనే కోరిక నెరవేరే అవకాశం కనిపించినకారణంగా కాంగ్రెస్ శాసన సభ్యులు తమ పార్టీకి సలామ్‌కొట్టి అధికారాలు ఉన్న పార్టీలో చేరుతున్నారని అనగలమా? ఇదేమీ కారణాలుకావు. మోతీలాల్ నెహ్రూ తేజబహదూర్ సప్రూవంటి నాయకులు అకాడ ఏకారణంగా గాంధీ నాయకత్వానికి ఎదురు తిరిగారో, అదే కారణం యీనాడు ప్రజాప్రతినిధుల చేత ఇన్ని ఆటలాడిస్తోంది. ఇందుకు విచారపడి ప్రయోజనంలేదు.

విమర్శించి ప్రయోజనం లేదు. ఈ ఆటను కట్టిం చే ఉపాయాలను కనిపెట్టడం చాలా అవసరమన్నది ప్రజా సామ్యం మనకు నేర్పుతున్న గుణపాఠం.

ఎక్కడికి పోతున్నాం?

కాంగ్రెసు శాసన సభ్యులు, లేదా మరొక పార్టీ శాసన సభ్యులకే తమ నాయకులంటే గౌరవం లేకపోతే ఒక ప్రజలకు వారంటే యేమి గౌరవముంటుంది? నాయకులపట్ల ఎవరికి గౌరవం లేని పద్ధతిలో రాజకీయాలను నడిపితే ప్రయోజనమేదైనవరూ?

ఏ రాష్ట్రంలోనూ, యేపార్టీ ప్రభుత్వమూ పట్టుమని పది నెలలయినా అధికారంలో ఉండకపోతే దేశంలో ఇల్లాలూ, బిడ్డలూ అల్లరుల ఎక్కువవాకా? సరిగ్గా అట్టి అస్థిమిత పరిస్థితులనే కారక దేశంలో సృష్టించి, చప్పట్లు కొట్టాలని చూస్తున్న విదేశాలున్నవనంగతిని మన రాజకీయ నాయకులు మరచిపోతున్నవా? లేక మరచిపోవడం లేదు. దేశంసుఖంగా ఉండాలనే ప్రజాస్వామ్య సిద్ధాంతిస్తున్నవి. కానీవిచిత్రమేమంటే కాంగ్రెస్ తోసహా దేశంలోనిరాజకీయ పక్షాలన్నీ ఒక్క సంతతి విస్మరిస్తున్నవి. స్వేచ్ఛ అంటే అరాచకం కాదు. స్వేచ్ఛాస్వాతంత్ర్యాలనేవిస్థిమితమైన, విచ్ఛిన్నమైన మనస్సునుంచి క్రమక్రమంగా పరిణమించి పరిఢవిల్లి, వ్యక్తిని నడిపించేవి. అట్టి స్థితికిమూలం ఆన్యోన్యాశ్రయ విధానం. అంగా ఇతరులకు అవకాశ మిచ్చేందుకు వీలుగా శారీరకోపకరణకంతకత్తగించుకొనకపోతే స్వాతంత్ర్య మనేది వెలుతక్కి అవుతుంది.

రాష్ట్రాలలో యీనాడు కనిపిస్తున్న దాగుడు మూతలాటలు 1966లో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకత్వానికి జరిగిన ఎన్నిక, 1967లో జరిగిన ఎన్నికల "తంతు" కొంత పరకూతారణమని అంగీకరించకతప్పదు. ఈ సంవత్సరం ప్రధాన మంత్రి అయిన అశ్వర్థ్ధి. తన నాయకత్వాన్ని స్థిమిత పరచుకోనేందుకు జనాకీంగా చెప్తున్న పనుల ప్రభావం రాష్ట్రాలలో శాసనసభాకాంగ్రెసు సభుమీదమాత్రమే కాక ఇతర పార్టీలమీద కూడా పనిచేస్తున్నది. అది అయా పార్టీలకు సంబంధించిన వ్యవహారం కానీ ఆ వ్యవహారం వర్యవసానంగా దేశంలోయేప్పుడే పరిస్థితులుమారుతూ మీతపడి ప్రయోజనమేమిటి? ఈ పరిస్థితులకు కారణం కారణమైనట్లు విమర్శించడం ఎవరికీ శ్రేయస్కరం కాదు. విమర్శలు ఉండవలసినదే. కానీ ఒక లక్ష్యంతో విమర్శించాలిగదా! చెడును తొలగించి, మంచిని నిలిపే పద్ధతులను విమర్శలు సూచించాలి గదా?

ఒక రాష్ట్రంలో ఒక ప్రభుత్వాన్ని కాపాడడానికి ఉపయోగించిన పద్ధతిని, మరొక రాష్ట్రంలో అదే పరిస్థితులలో ఉపయోగించిన వారిని విమర్శించడం ఎక్కువైనది. మంత్రి కావడమే లక్ష్యంగా భావించినప్పుడు అలజడ్యాన్ని సాధించేపద్ధతి పదయితే మాత్రమేనని ధోరణి ఎక్కువైనది.

అలజడికీ, అలజడ్యాన్ని సాధించడానికి ఉపయోగించే పద్ధతులకూ సంబంధం లేకపోవడం ప్రజాస్వామ్యానికి చేటు తెస్తుందని అనిపిస్తుంది.

మేధావులు హెచ్చరించినపుడుగాంధీ అంతటి నాయకుడే ఆ హెచ్చరికలను పట్టించుకోనలేదు.

ఇటువంటి పరిస్థితులలో, ప్రజాస్వామ్యం నిలవాలంటే ప్రజలు దైనందిన రాజకీయాలను ఇతోధికంగా అవగతం చేసుకోనడవలసిరావడం ప్రజలు అనే టవుటకే ప్రజలు అనే ప్రశ్నవస్తుంది. "ప్రజలు మమ్మల్ని బలపరుస్తున్నారు. మా కార్యక్రమాన్ని ప్రజలు ఆమోదిస్తున్నారు. అనేమాటలు రోజూ మనం వింటున్న వేగదా! ఈమాటల నిజానిజాలను తేల్చేపర్యాట్లు రాజ్యాంగలోపలుండడమవసరమన్నది, వర్తమాన భారత ప్రజాస్వామ్యం నేర్పుతున్న గుణపాఠాలలో ముఖ్యమైనది.

ప్రజాస్వామిక దేశాలలో లేవనే కారణాన "రీకాల్", "రిఫరెండం" అనుమన రాజ్యాంగంలో ఏర్పాటుచేయలేదు వాటిఅవసరం ఆనాడు అంతగా కనిపించని మాటకూడా నిజమైనేమో! కాని భారతదేశంవంటి పెద్దదేశంలో ప్రజాస్వామ్యం పటిష్టంగా కట్టుదిట్టంగా పనిచెయ్యాలంటే అందుకు దోహదపడే యేర్పాట్లన్ని రాజ్యాంగంలోనే వుండాలి.

(శివ పేజీ తరువాయి)

మలుపులు

పడేస్తాడు!! రవి పరిస్థితి కూడాఅట్లానే ఉంది.

సరేఅని తీరుకుంటా? లేదు. అన్నదమ్ముల తగవేత్రయోదవిని జాగ్రత్తపడ్డాడు రాధా దేవి. రాధా! నాగోడు కూడా తడియారిపోతోంది. కనిష్ఠాంగాని అవిరై పోతూంది కరుణించి నన్ను కనికరించడి రాధా దేవిగారూ! మేమమాటలు ఒకదానితో ఒకటి పరుగు పందేలు వేసినట్లు నీలోలాగాలలో తేలిపోతూంటే వ "తేలి తేలిపోతేలి" కూడా సంతోషంతో ఎట్లా 'రన్నింగ్ రేస్' పట్టేడో చూశాం దానితో మేము తక్కువా అన్నట్టు చుక్కలన్ని "మ్యాన్లు" వెంటబడ్డాయ్ నింగు జాలిని చూచిన సముద్రుడు పంపించిన ఉప్పొంగుతున్నాడు ఏమీ తెలియని అలచరాలు ఏవి టావింతయని పెకిలియాడుచు పక్కున నవ్వుతున్నాయ్' రంగురంగుల "అలపువ్వులు నన్నుల పండువుగా ఎట్లా మిలమిల లాడుతున్నాయో చూడు రాధా ఈ వినిర్మల సరోజములు తమరోవరమును ఎతగ పునీతం చేసి శోభను గూర్చినవో గదా' తీయని "తేమావిచిగురాకు"ల మెక్కి మత్తుగా మదురంగా ఎదోభావవీచిక అలపిస్తూంది కదూ యీ కోకిల అంటూ గడిలో పేలాడుతోన్న అయిల్ పెయింటును చూపిస్తూ తన హృదయావేదనను వెల్లడుచుస్తున్నాడు రవి

రాధ మాత్రం క్రీగుటి రవి ప్రతిచర్యను చూస్తూంది రవిని చూడకుండ మునిముని నవ్వులు నవ్వుతోంది అటు చూడు మగపావురం వెంటపడుతోంది అడుపావురం" అని పరోచెబుతున్నాడు రవి పావురపు జంటను చూస్తూ

"కాదు ... కాదు ... మగపావురమే అడపావురం వెంటపడుతోంది. సరిగ్గా చూడండి!" అంది నవ్వుతూనే రాధ!

"అవవో! అడపావురమే మరి దాని వెంటపడుతోంది. కావాలంటే చూడు" - అన్నాడురవి యథాలాపంగా

"కావాలంటేరండి చూద్దాం!" అంటూ రవిచేతిని పట్టుకొని కోటలోకి లాక్కొని పోయిందిరాధ తరుపెందెంమాట జ్ఞాపకం తేక.

"అరే! చూడు" రెట్టించాడు రాధను రవి.

"యాకావా? రాధా నాదేజయం. మీ అడజాతే మా మగజాతి వెంటపడుతోంది!" - అన్నాడురవి.

"ఏం! కాదు-బుంగమూతిపెట్టింది" రాధ

"అమ్మయ్యా! మాట్లాడావుగాని రాధా హాయిగా ఒక్కపాట పాడవా! నీ గానసుధతో నాహృదయాన్ని పులకింపజేయవా!" అని ప్రేమగా రాధ ముంగురులుసవరించి చెక్కిలినొక్కాడు రవి.

మలయమారుతం వీచింది. రెండు హృదయాలుకలసి అట్లా ఎంతసేపు ఉన్నారో!" "అమ్మగారు" అని పని మనిషి "నేవెళ్తున్నానండి!" అన్న కేకు ఉలిక్కిపడ్డారు రాధా రవి చాలారోజుల తర్వాత కుసుమ్రజానిన ఉత్తరాన్ని రవికి చూపించింది రాధ

డియర్ రాధా.

నేను జీవితంలో చేయరాని పొరపాటు చేశాను అని తేమిటి? నీకేం తక్కువ కుసుమ? అని నీవడిగవచ్చు. హైదరాబాద్‌కు నేనువచ్చిన కొద్దిరోజులకుసాహిరాజాకుసురిచయమైందికదా ఎమ్మెస్సీలో సహాధ్యాయులం. అదు మూలంగా మా పరిచయం స్నేహంగా మారిపోయింది. ఒక్క పరోజులు కాలేదు అర్థరాత్రి మధ్యన, చెబుపుకూడా పట్టకుండా ఒకర్ని చూడకుండ మరొకరం ఉండలేక పోయాం. పైనలు ఎక్జామ్సు అయినవి. క్లాసు ఫంక్షన్ రోజున ఆటోమీద సంతకాలు చేయించు కుంటున్నారు. నా ఆటోమీద: నీ పురోభివృద్ధి నాకాంక్షిస్తూ"

నీ

అన్న